జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :92 పేజీలు 8 వెల : 5 ఆదివారం 21 డిసెంబర్ 2025






## మరో చెరువుకు కబ్జా నుంచి విముక్తి

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి

**ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే పక్రియ**

**ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యం**

**స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.



2లో..



2లో..

సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల

## ధాన్యం సేకరణ

ఇప్పటికే 28లక్షల34 వేల మెట్రిక్ టన్నులు పూర్తి

మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి



2లో..

ప్రేమించే గుణాన్ని పంచిన

## ఏసు ప్రభువు

ఎల్బీనగర్ క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్

ఆజ్మీర్ దర్గాకు సిఎం ఛాదర్ సమర్పణ

పంచాయితీ ఎన్నికలపై

## కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

**16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం**

పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.



2లో..

## రౌడీయిజం చేస్తే.. యోగీ బాట పడతాం



2లో..

కాలుకు కాలు..చేయికి చేయి తీస్తాం

రాజకీయం చేయాల్సి వస్తే వెనక్కి తగ్గం

ప్రజల కోసం కూటమిగా కలసి సాగుతున్నాం

మీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదు

వైకాపా నేతలకు డిప్యూటి సిఎం పవన్ ఘాటు హెచ్చరిక

పొట్టి శ్రీరాములు జలధార పథకానికి పెరవలిలో శ్రీకారం

## ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు



అప్రమత్తంగా ఉండాల్సిందే

ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జనార్

2లో..

## బెంగాల్లో మహా జంగిల్ రాజ్

**చొరబాటుదారులకు అండగా మమత**

**విరుచుకు పడ్డ ప్రధాని మోడీ**

కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్ సారథ్యంలోని పశ్చిమబెంగాల్ ప్రభుత్వంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చొరబాటుదారులను కాపాడుకునేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని, బెంగాల్‌లో చొరబాటుదారులకు టీఎంసీ ప్రాపకం లభిస్తోందని విమర్శించారు. తహెర్‌పూర్‌లో శనివారంనాడు జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఫోనులో ప్రధాని మాట్లాడుతూ, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ 'మహా జంగిల్ రాజ్'కు బీజేపీ చరమగీతం పాడుతుందని చెప్పారు.



అవినీతి, ఆశ్రితపక్షపాతం, బుజ్జగింపు రాజకీయాలు రాష్టాన్ని ఏలుతున్నాయని ఆరోపించారు. 'వాళ్లు బీజేపీని ఎంత గట్టిగానైనా వ్యతిరేకించనీయండి. కానీ పశ్చిమబెంగాల్ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారో నాకయితే అర్థం కావడం లేదు. మీరు మోదీని వ్యతిరేకించండి, కానీ ప్రజల సంతోషాన్ని అడ్డుకోకండి. ప్రజల హక్కులను కాలరాయకండి. వారి కలలను చెల్లాచెదురు చేసే పాపానికి ఒడికట్టకండి. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వమని పశ్చిమబెంగాల్ ప్రజలకు ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాను' అని మోదీ విజ్ఞప్తి చేశారు.

కాగా, వాతావరణ ప్రతికూలత కారణంగా మోదీ హెలికాప్టర్ తహెర్‌పూర్‌లో దిగలేకపోయింది. దీంతో ఆయన కోల్‌కతా విమానాశ్రయానికి తిరిగి వెళ్లిపోయారు. పశ్చిమబెంగాల్‌లోని నదియా జిల్లా రణఘాట్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు.

## అమరజీవి జలధార ఆదర్శప్రాయం

ఇంటింటికీ మంచినీటి కల సాకారం



2లో..



2లో..

## నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

- రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
- రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
- కాంగ్రెస్‌లో ఓ కాలు..బిజెపిలో ఓ కాలు పెట్టింది రేవంతే
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2లో..

ఉద్యోగ నియామకాల్లో

## జాప్యం తగదు

జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే

లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

బిఆర్ఎస్‌తో కాంగ్రెస్

## కుమ్మక్కు

అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి

మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



2లో..

## ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు


హైదరాబాద్:పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

## నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా

**హైదరాబాద్:** రేవంత్.. ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు... నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్ ఇంట్లోని మహిళలను, పిల్లలను, మనవడి గురించి నేను మాట్లాడను. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబ సభ్యుల విషయంలో నేను చిల్లర రాజకీయాలు చేయనన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కు హనీమూన్ ముగిసింది. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు .కేసీఆర్ ఆదివారంఅన్ని విషయాలపై దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ మరోసార్గి÷ర్ అయ్యారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కి హనీమూన్ ముగిసిందంటూ ఆయన ఎద్దేవా చేశారు. శనివార తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సంద్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. లోకల్ బాడీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్ కార్యక్రమం ఉంటుంది. కేసీఆర్ బహిరంగ సభలపై రేపటి సమావేశంలో నిర్ణయం ఉంటుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు...కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ప్రెస్ మీట్ పెట్టి.. బీఆర్ఎస్ లోనే ఉన్నామనటం పెద్ద కామెడీగా ఉంది. పంచాయతీ ఎన్నికల విషయంలో రేవంత్ చెప్తోన్న 66శాతం నిజమైతే.. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైపోల్స్ కు రావాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ గా నేను ఫెయిల్ కాదు. నేను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక32జిల్లా పరిషత్, 136మున్సిపాలిటీలు గెలిచాము. రేవంత్ సీఎం అయ్యాక.. సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించలేదు. నేను ఐరన్ లెగ్ కాదు.. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించరు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారు. అలానే గ్రేటర్‌లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదు. జీహెచ్ఎంసీని మూడు కార్పోరేషన్లు చేయాలనేది రేవంత్ రెడ్డి ఆలోచనగా ఉంది. అయితే గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై కూడా సీఎంకు స్పష్టత లేదు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది.ఫార్ములా ఈ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్ కు అర్థమైంది. రేవంత్ పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. కాంగ్రెస్ పాలన దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రకు వెళ్ళిపోతున్నాయి. విరూపాక్ష అనే కంపెనీ కర్నూలుకు వెళ్లింది. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. టైమ్ కోసం ఎదురు చూస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు, రేవంత్ రెడ్డికి ప్రజలు సరైన తీర్పు ఇస్తారు. ఇక 42శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇవ్వమని చెప్పటానికి రేవంత్ ఎవరు?. మేము పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30శాతం సీట్లు బీసీలకు ఇచ్చాము.

ఆయన నుంచి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. మార్కెట్ యార్డ్ లు బీసీలకు ఇచ్చాము. అలానే విద్యా, ఉపాధిలో బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరని అన్నారు. అఖిలేష్ యాదవ్ తో ఫ్రెండ్లీగా ఉంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు బాధ ఎందుకన్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీకి మాత్రమే లోపాయికారి ఒప్పందం ఉంది. తెలంగాణ కాంగ్రెస్ కు ఏటీంగా మారిందని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా స్వయంగా అన్నారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీ దుబే గృహప్రవేశానికి తెలంగాణ సీఎం ఎందుకు వెళ్లారో రామచంద్రరావు చెప్పాలి. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్ళల్లో జరుగుతున్నాయో మాకు తెలుసు. దేశ రాజధాని ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ లో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీనే. తెలంగాణ సీఎం రేవంత్ .. ఒక కాలు కాంగ్రెస్ లో.. మరొక కాలు బీజేపీలో ఉంచారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉందని అంటున్నారు. కిషన్ రెడ్డి మాకు చేసింది ఏంటో చెప్పాలి' అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

## ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు



**హైదరాబాద్:** ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్టాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఫహీం ఖురేషీ, తెలంగాణ హజ్ కమిటీ ఛైర్మన్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, మైనారిటీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మైనారిటీ నేతలు హాజరయ్యారు..

# బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు



హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లపై కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన.. అవినీతి మయంగా, దరిద్రంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. తల నరికినా.. పైసా లేదని సీఎం రేవంత్ అంటున్నారని.. అందువల్లే ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లాగే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటున్నారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని పదేళ్ల నుంచి అంటున్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి పోటీ చేయలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీతో కలిసి బీఆర్ఎస్ బరిలో దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపుతానన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమైయ్యాయని నిలదీసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను జైలుకు పంపారా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో జైలుకు పంపారా? డ్రగ్స్ కేసులో జైలుకు పంపారా? ఫాం హౌస్ కేసులో జైలుకు పంపారా? కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులు కాబట్టే కేసీఆర్ ఫ్యామిలిలో ఎవరినీ జైలుకు పంపలేదని ఇరు పార్టీలపై బండి సంజయ్ ధ్వజమెత్తారు .

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిన తర్వాత కేసీఆర్ ఎక్కడా కనబడలేదని.. అయితే ఫామ్ హౌజ్ లేదా యశోదా ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఫామ్ హౌజ్ పాలను తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్న ఆయన.. పంచాయితీ ఎన్నికల్లో తమ పార్టీకి గతంలో 100 సీట్లు వస్తే.. ఇప్పుడు 600కు పైగా స్థానాలొచ్చాయన్నారు. లీకు వీరులు అన్ని పార్టీలోనూ ఉన్నారని ఈ సందర్భంగా కౌంటర్ వేశారు.ఆంధ్రప్రదేశ్(ఁనిటరసజీ ఖసజీటఱబర) లో కూటమి పాలన అద్భుతంగా సాగుతోందని బండి సంజయ్ కొనియాడారు. 'ఏపిలో కూటమి పాలనకు వందకు వంద మార్కులు పడతాయి. ఈ విషయంలో అనుమానాలున్నవారు మూర్ఖులు. అలాంటివారు ఆసుపత్రికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలి. ఏపిలో అభివృద్ధిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది' అని కూటమి పాలనపై ప్రశంసలు కురిపించారు.

# 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి



**అనకాపల్లి:** 2029 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా పనిచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 86 మెట్రిక్ టన్నుల చెత్త ఉంచి పోయిందని.. అక్టోబర్ 2 నాటికి ఆ చెత్త తొలగించామని తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి ప్రతీ ఇంటి నుంచి చెత్త కలెక్ట్ చేసే ప్రక్రియ 100 శాతం పూర్తి చేస్తామని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఇందులో భాగంగా తాళ్ళపాలెంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సమయంలో ప్రధాని తనకో బాధ్యతను అప్పగించినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల సీఎంలతో సమగ్ర చర్చ జరిపి నిర్వహణ అప్పగించారన్నారు. ఏ కార్యక్రమం అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయాలు సాధించగలమని చెప్పుకొచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుండి నడిపించేది గ్రీన్ సోల్జర్లని.. వారికి అభివాదాలు తెలియజేశారు. రీసైకిల్ ఏకానమి సృష్టించామని.. అందరి ఆరోగ్యం కోసం ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. సాలిడ్ వేస్ట్ ను కంపోస్ట్ యూరియాగా మారుస్తున్నారని దీని వల్ల రైతులకు దిగుబడి పెరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సైనికులని చెప్పుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కిచెన్ గా÷-డర్గ÷న్స్‌కు రూ.5లక్షలు సాయం అందిస్తామన్నారు చంద్రబాబు. వేస్ట్ ఎనర్జీ ఎ÷-లాంట్‌తో రోజు వెయ్యి టన్నుల చెత్త సేకరించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రంలో సింగల్ యూస్ ఎ÷-లాస్టిక్ ఉండకూడదన్నారు. ఏ ఆఫీస్‌కు వెళ్లకుండా మొబైల్ ద్వారానే సేవలు పొందే అవకాశం తెస్తున్నామని చెప్పారు. 'నాది ఉడుంపట్టు.. వదిలి పెట్టేది లేదు' అని తేల్చి చెప్పారు. స్వచ్ఛాంధ్రలో అనకాపల్లి 13వ స్థానంలో ఉందన్న సీఎం.. ఇంకా మెరుగుపడాలని సూచించారు. అనకాపల్లి పరిశ్రమల హబ్‌గా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. జిల్లాలో మొదటి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ ను 90 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అరకు కాఫీ కోసం ఆనంద్ మహేంద్ర ట్వీట్ చేశారని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్గానిక్ బెల్లం చేసి ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ముందుకెళ్లాలని సూచించారు. రెండు నెలల్లో పోలవరం నీళ్లు అనకాపల్లికి వస్తాయన్నారు. గోదావరి నీళ్లు వంశధారకు అనుసంధానం చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని సహాయం కోరినట్లు చెప్పారు. ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు సీఎం. త్వరలో అనకాపల్లి జిల్లాలో ఆర్సీలార్ మిట్టల్‌తో

స్టీల్ సిటీ ఏర్పడుతుందని వెల్లడించారు. అల్యూమినియం సిటీ కూడా సిద్ధం చేస్తున్నామన్నారు.

మెడికల్ కాలేజ్‌లకు పీపీపీ కింద ఇచ్చామన్న సీఎం.. గతంలోనూ 104, 108లు ప్రైవేట్‌కే ఇచ్చారు కదా? ప్రశ్నించారు. రుషికొండను గుండు కొట్టారని విమర్శించారు. రుషికొండకు రూ.500 కోట్లు ఖర్చు చేశారని.. ఆ సొమ్ములతో మెడికల్ కాలేజ్ కట్టొచ్చన్నారు. వైసీపీ హయాంలో ఏజెన్సీని గంజాయి వనంగా మారిస్తే.. కూటమి ప్రభుత్వం వచ్చి కాఫీవనంగా మార్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# రౌడీయిజం చేస్తే..యోగీ బాట పడతాం



కాకినాడ:వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు

రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడని ఘాటు హెచ్చరికలు చేశారు. బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు. 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు. పెరవలిలో నిర్వహించిన సభలో వైసీపీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉండగా వైసీపీకి భయపడేదిలేని, పదేళ్లుగా పార్టీ పెట్టి కూడా వెనక్కు తగ్గానని జనసేన అధినేత చెప్పుకొచ్చారు. సీట్లు అమ్ముకున్నానని తనపై విమర్శలు గుప్పించారన్న పవన్.. ప్రజల కోసమే సీట్లు తగ్గించుకున్నానని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన బూర్గుల రామకృష్ణా రావు, పొట్టి శ్రీరాములే తనకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విభజన వల్ల నష్టపోయాం.. ఇక నష్టపోకూడదనే మేమంతా ఏకమయ్యాం. ఎవరి ప్రాణ త్యాగంతో రాష్ట్రం ఏర్పడిందో వారిని స్మరించు కోవడం మన ధ్యేయం. త్యాగజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి దండ వేద్దామంటే ఎక్కడా విగ్రహం కనిపించలేదు. రాష్ట్రం కోసం త్యాగం చేసిన వ్యక్తిని నెల్లూరు జిల్లాకు పరిమితం చేశాం. ప్రధానిమంత్రికి ప్రపంచమంతా శత్రువుల్లా తయారయ్యారు. కొన్ని పరిణామాల వల్ల ఆయన నా సభలకూ రావడానికి ఇబ్బంది పడుతున్నారు. తెలుగు జాతి, తెలుగు ఆత్మగౌరవం అని మొదటిసారి మాట్లాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. డొక్కా సీతమ్మ కులం చూడలేదు. అమ్మా.. ఆకలి అంటే అన్నం పెట్టారు. చిన్న పిల్లలకు గుర్తుండిపోయేలా మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టాం. రాష్ట్రానికి మంచి స్పందన జరగాలనే నేను తగ్గి, కూటమితో కలిశాను' అని పవన్ పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకం చేపట్టామని ఈ సందర్భంగా పవన్ అన్నారు. 'అక్వా కల్చర్ వలన భూగర్భ జలాలు కలుషితమయ్యాయంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. రూ.7,500 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు రాష్ట్రంలో అందరికీ అందిచాలని నిర్ణయించాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు నేను భయపడలేదు. మీ దౌర్జన్యాలకు భయపడలేదు. అధికారంలోకి వస్తే చంపేస్తాం.. అంటే ఏం మాట్లాడతాం. సిగ్గుందా అలాంటి మాటలు మాట్లాడడానికి? మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్లను జైలులో వేస్తామంటున్నారు. అలాంటి వారికి పవన్ కళ్యాణ్ భయపడడు. వారి వెనుక రౌడీలు ఉంటారని అధికారులు భయపడుతున్నారు. అటువంటి రౌడీలకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లా.. కాలికి కాలు, చెయ్యికి చెయ్యి అనేలా ట్రీట్మెంట్ ఇస్తే.. వారంతా కకావికలం అయిపోతారు. మేమంతా కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటే వారు ఏమైపోతారు? పద్ధతులు మార్చుకోండి అంటూ హెచ్చరించారు. గీతలు దాటి మాట్లాడొద్దు. అలా మాట్లాడితే.. వారి చేతుల్లో గీతలు తీసేస్తాం. పాత పద్ధతిలోనే మేముంటామని వైసీపీ నేతలు అంటే.. నేను విసిగిపోయాను. అలాంటి వారి ప్రాణాలకు గ్యారంటీ లేదు. అడ్డగోలుగా వెళతామంటే.. రోమం రోమం తీసేసి కూర్చోబెడతాం. నాయకులు చేసే పాపాలకు ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ప్రశ్నించారు. కులాల సమూహం అని కొట్టుకుంటున్నారే గానీ.. సమూహంగా మన దేశం కోసం మాట్లాడడం లేదు' అని జనసేన అధినేత పవన్ పేర్కొన్నారు.



## ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

హైదరాబాద్: ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు. అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైడ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930 కి లేదా 100 కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చేప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి. మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడించారు.

## పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

హైదరాబాద్: పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై పోస్టుమార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

**విజయవాడ:** రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలులో రైతుకు సహాయంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని అన్నారు. 24 గంటల్లోపే విక్రయించిన ధాన్యం నగదును రైతు ఖాతాలో జమ చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## అమరజీవి జలధార ఆదర్శప్రాయం

అమరావతి 'అమరజీవి జలధార'పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. ఇంటింటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ కల్యాణ్ చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. 'అమరజీవి జలధార' పథకానికి శ్రీకారం చుట్టి, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మంగళగిరిలో కృపాసమాజం వారి కృపాప్రాంగణం పున:ప్రతిష్ఠ ఆరాధన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో లోకేశ్ మాట్లాడారు. నాడు, నేడు, ఎప్పుడూ మంగళగిరి ప్రజల సేవలో అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

## కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ...

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



పోరుమామిళ్ల కృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు. శ్రీశ్రీ భగవాన్ పుట్టపర్తి సాయిబాబా శతజయంతి వేడుకల సందర్భంగా కృష్ణ శారద డిగ్రీ కళాశాల లో వ్యాసరచన పోటీ లు. శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో మొదటి బహుమతి . బి. అఖిల సౌజన్య. రెండవ బహుమతి కె గురు మహేశ్వరి. మూడవ బహుమతి .షేక్ నజీమున్నిసా. మెమెండో. ప్రశంసా పత్రం. కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థులు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ. శ్రీ పుట్టపర్తి సాయిబాబా భగవంతుని స్వరూపమని ఆయన. వైద్యం. విద్య. తాగునీటి సమస్యపై రెండు తెలుగు రాష్ట్రాల్లో వేల కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల అవసరాలకు ఇబ్బందులు పడకుండా చేయడం జరిగిందని. సామాన్య ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యి చనిపోతుంటే .వారికి ప్రత్యేక ఆసుపత్రులను నిర్మించి ఎంతో మంది నిరుపేదలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు. ఇతర ఆపరేషన్లు. చేసి ప్రాణాలను కాపాడడం జరిగింది అని. విద్య కోసం అనేక మెడికల్ ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాలలను స్కూళ్లను . ఏర్పాటు చేసి పేద విద్యార్థిని విద్యార్థులకు అవకాశం కల్పించా రూ అని. భారతదేశంలోనే కాక ప్రపంచంలో నీ.120 దేశాల్లో లక్షలాదిమంది ఆయన భక్తులు ఉన్నారని. దేశ ప్రధానులు. రాష్ట్ర ప్రతులు. ముఖ్యమంత్రులు. ఇతర దేశ ది. నేతలు. అధ్యక్షులు ఎంతోమంది సాయిబాబా గారిని. దర్శించుకుంటున్నారని. ఆయన మహిమల వల్ల ఎంతోమంది ప్రయోజకులయ్యారని. ఆయన ఆశీస్సులు పొందిన వారికి మంచి జరుగుతుందనే నమ్మకంతో కోట్లాదిమంది భక్తుల విశ్వాసం అని నాగార్జున రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ ప్రభాకర్. యోగేశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి. అమర్నాథ్ రెడ్డి. పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కె.యల్ యూనివర్సిటీ, వద్దేశ్వరం, గుంటూరు నందు డిసెంబర్ 18 నుండి 20 వరకు రాష్ట్ర స్థాయి యువజన ఉత్సవాలు - ఆంధ్ర యువ సంకల్ప్ 2025 కార్యక్రమం లో భాగంగా జానపద నృత్యలు, జానపద గీతాలు, కవితా రచన, కథా రచన, సైన్స్ మేళా, చిత్రాలేఖనం అంశాలలో నిర్వహించిన పోటీలకు నంద్యాల జిల్లా మొదటి స్థానంలో నిలిచిన విజేతలు పాల్గొన్నారు.
ఇందులో న్యూక్లియస్ జూనియర్ కాలేజీ నంద్యాల లో ఇంటర్మీడియట్ 2 వ సంవత్సరం విద్యార్థిని వి.శ్రావణి కి పెయింటింగ్ అంశం లో 3 స్థానం లో నిలిచి రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రము అందుకున్నారు కర్నూలు నంద్యాల జిల్లా బృందానికి సెట్కూరు పర్యవేక్షకులు శ్రీ శ్యామ్ బాబు టీమ్ మేనేజర్ గా వ్యహరించార

## మహిళల ఆరోగ్యం - అభివృద్ధి, శిశు సంక్షేమం కూటమి ప్రభుత్వ ద్వేయం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ.


**ప్రకాశం :- ఉదయం న్యూస్**




అంగన్వాడీల సేవలు మరింత విశృతపరిచే కార్యక్రమంలో భాగంగా మన కూటమి ప్రభుత్వం 5జి ఫోన్ లను అందజేయడం అభినందనీయమని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అభిప్రాయపడ్డారు.దర్శి పట్టణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం దర్శి నియోజకవర్గం లోని 334 మంది అంగన్వాడి కార్యకర్తలకు,15 మంది సూపర్వైజర్ల కు మొత్తం 344 మందికి 5జి ఫోన్ లను అధికారులతో కలిసి అంగన్వాడి కార్యకర్తలకు శనివారం 5%+% ఫోన్ లను డాక్టర్ లక్ష్మీ అందజేశారు.మహిళల భద్రత, మహిళల ఆరోగ్యమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం అంగన్వాడీలను బలోపేతం చేసి శిశువుల పరిపుష్టి, మంచి ఆహారం, మంచి ఆరోగ్యం అందించాలన్న లక్ష్యంతో సాంకేతికతను జోడించే విధంగా ఇలాంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం ప్రజల అభివృద్ధి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని ఆమె తెలిపారు. అదే స్ఫూర్తితో మనం కూడా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు చేయి చేయి కలపాలని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకోవాలన్నారు మహిళా పక్షపాతిగా, మహిళల ఆరోగ్యం పట్ల తనకు మక్కువ ఉందని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఒక డాక్టర్ గా తన వద్దకు రావచ్చని మహిళలు తన సమస్యలు చెప్పుకోవచ్చు అని ఫోన్ చేసినా నాతో మాట్లాడచ్చని మీకు ఒక డాక్టర్ గా నేను ఒక సేవకురాలుగా మీ ఆరోగ్యం, అభివృద్ధి, పరిపుష్టి కోసం నిరంతరం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఒక మహిళగా శిశువుల వృద్ధి, పరిపుష్టికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఇంటింటికి వెళ్ళాలి ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఆహారం శిశువులకు చేరాలి మంచి సమాజం కోసం, ఆరోగ్యమైన సమాజం కోసం, అభివృద్ధి కోసం, మహిళల సంక్షేమం కోసం, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం ఉండేందుకు అంగన్వాడీ కార్యకర్తలు ముందుండి పనిచేయాలని ఆమె కోరారు.ప్రభుత్వ సంకల్పాన్ని నీరుగాచవద్దని అలా ఏ ఒక్కరు వ్యవహరించిన తగిన చర్యలు తప్పవని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ బాధ్యతగా సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో దర్శి మండల ఎంపీడీఓ కల్పన అంగన్వాడీ సీడీపీఓ ఆర్. పరిమళ గదర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర్ రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి శ్రేణులు, తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ ల అందచేత ఎస్సై రామారావు.

**ఉదయం ఖమ్మం జిల్లా//ఖమ్మం**




జిల్లా వైరా పోలీస్ స్టేషన్లో నిధులు నిర్వహిస్తున్న ఎస్సై రామారావు వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ,ద్వితీయ సంవత్సరము చదువుతున్న 70 మంది నిరుపేద విద్యార్థులకు 50 వేల రూపాయలతో యూనిఫామ్ దుస్తులు కొని విద్యార్థులకు అందచేసిన ఎస్సై రామారావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి గ్రామానికి చెందిన తమ తల్లిదండ్రులైన కీ. శే పుష్పాల జగన్నాథం బి ఇందిరమ్మల జ్ఞాపకార్థం వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు మరియు కుటుంభ సభ్యులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు( ఏకరూప దుస్తులు) ఉచితముగా అందించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ పి రామారావు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నవీన జ్యోతి తమ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు కావాలని విజ్ఞప్తి చేయగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలములో నిర్వహిస్తున్నామని అందులో భాగముగా ఈరోజు వైరా లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ లు తమ కుటుంభ సభ్యుల ఆధ్వర్యములో అందించామని, ప్రభుత్వ, పాఠశాలలో, కళాశాలలో చదివే నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ కుటుంబము అండగా ఉంటుందని విద్యార్థులు కష్టపడి చదివి మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ సందర్భముగా తాము అడిగిన వెంటనే పేద విద్యార్థులకు యూనిఫామ్ లు అందించిన వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు కు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్ కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే జి రామ్ జి బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి.

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

వామపక్ష పార్టీల పిలుపు




ఉపాధి హామీ పథకాన్ని ఊపిరి తీసే జిరాంజి బిల్లుకు వ్యతిరేకంగా 22వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలని వామపక్ష పార్టీలు పిలిపిచ్చాయి. ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నాయకులు టి రమేష్ కుమార్, బాబా ఫక్రుద్దీన్, టి రామచంద్రుడు,మురళి,శ్రీను, నరసింహ నాయక్, బాలవెంకట్, లక్ష్మీదేవి, మార్క్ ఎంఆరనాయక్ నివాసరెడ్డి,తదితరులు మాట్లాడుతూ వామపక్షాల పోరాటంతో గతంలో యూపీఐ ప్రభుత్వంలో ఈ ఉపాధి హామీ పథకాన్ని సాధించడం జరిగిందని, ఈ పథకం వల్ల పేదల జీవితాలు కొంతైనా మెరుగుపడ్డాయని ఇతర పనులకు కూడా ఈ పథకం వల్ల కూలి పెరిగిందని అటువంటి ఉపాధి హామీ పథకం యొక్క ఊపిరిని తీసే పద్ధతిలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి అనేక ప్రయత్నాలు చేస్తుందని వారన్నారు. నిధులు తగ్గించడం యంత్రాలు ఉపయోగించడం నిధులను పక్కదారే మళ్ళించడం లాంటి అనేకం చేసిందని వారన్నారు.100 రోజుల పని గ్యారంటీ పథకంగా ఉన్న 40 రోజుల మించి ఎక్కడ పని చూపించలేదని వారన్నారు. మన జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న ఈ ఉపాధి పథకాన్ని మహాత్మా గాంధీ పేరు తొలగించి జి.రాంజీ పథకం పేరు తో కొత్త బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకున్నారు. ప్రతిపక్షాల నిరసనలు సైతం లెక్కచేయకుండా వారి గొంతును నొక్కారు..ఈ బిల్లులో పేరుకు వంద రోజుల నుంచి 125 రోజుల వరకు పని దినాలు పెంచుతామని చెప్పిన గత అనుభవం రీత్యా ఎక్కడ 40రోజుల పని కూడా జరిగిన పాపాన పోలేదు. రోజులు పెంచినా కేంద్రం నిధులు మాత్రం పెంచలేదు. మరోవైపు గతంలో కేంద్రము 90% రాష్ట్ర వాటా పది శాతంగా ఉండేటువంటి పథకమును మార్చి కేంద్రం 60% రాష్ట్రం 40% వాటగా నిర్ణయించిందన్నారు. 10% వాటా కూడా గతంలోకి రాష్ట్ర ప్రభుత్వాలు కట్టలేని పరిస్థితిలో ఉండగా 40 శాతం పెంచడం వల్ల ఇక భవిష్యత్తులో రాష్ట్ర వాటా ఇవ్వదు. రాష్ట్రం నిధులు ఇవ్వలేదని కేంద్రం కూడా నిధులు ఇవ్వకుండా ఈ పథకాన్ని నీరు కార్చేచేందుకు కుట్ర పన్నుతున్నారని వారన్నారు. కావున ఈ బిల్లు ఉపాధి హామీ పథకం నీరుగాచే పద్ధతిలో ఉందని వెంటనే ఈ బిల్లును ఉపసంహరించుకునేలాగా 22వ తేదీ జిల్లా కార్యాలయం వద్ద కలెక్టర్ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని వామపక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు.

## ం' నుండి 5 సంవత్సరాలు లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి.

-జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడి

**ఉదయం న్యూస్అల్లూరి జిల్లా (పాడేరు)**




20.ఈ నెల 21 వ తేది అనగా (ఆదివారం) న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమనికి ముందుగా అవగాహన ర్యాలీని ఈరోజు ఉదయం జిల్లా కలెక్టర్ పాడేరు ఐ.టి.డి.ఏ (%ఞణూ%) కార్యాలయ ఆవరణలో జెండా ఊపి పల్స్ పోలియో ర్యాలీ ను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు గాను అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులందరికి విధిగా పోలియో వేయించాలని పిలుపునిచ్చారు. ఈనెల 21, 22, 23, తేదీల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇతర కారణాల వలన రేపు అనగా 21 న (ఆదివారం రోజు) పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లలకు ఈ నెల 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి వంద శాతం పోలియో చుక్కలు వేయడం పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన చిన్నారుల తల్లిదండ్రులను అవగాహన కలిపించి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పల్స్ పోలియో కార్యాక్రమంపై గోడ ప్రతులు, బ్యానర్లు, పోస్టర్లు అతికించాలని అవగాహన కార్యాక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని తెలియజేసారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అర్హులైన 0 - 5 సంవత్సరాల 1,29,959 మంది చిన్నారులను లక్ష్యంగా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ఇందుకు మొత్తం 2,506 బూత్ లను ఏర్పాటు చేసి 10,024 మంది వ్యాక్సినేటర్లు, 233 మంది పర్యవేక్షకుల ద్వార నిర్వహించడం జరుగునని, 37 ట్రాన్సిట్ పాయింట్లు, 74 సంచార బృందాలను అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. వలస కార్మిక ప్రాంతాలు, నిర్మాణ స్థలాలు, ఇటుక బట్టీలు వంటి 39 హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ఇందుకోసం 1.82 లక్షలకు పైగా డోసులు అందుబాటులో ఉంచడం జరిగిందని, 73 కోల్డ్ చైన్ యూనిట్లు సిద్ధం చేశామని వివరించారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఏ.ఎన్.ఎం.లు, హెల్త్ అసిస్టెంట్లు, పర్యవేక్షకులు, సి.హెచ్.వోలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థల యాజమాన్యం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ గారు తెలియజేసారు. అనంతరం వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి గుమ్మ తనూజ రాణి, పాడేరు శాసనసభ్యులు మత్యరాస విశ్వేశ్వరరాజు, ఏం.ఎల్.సి డా. కుంబ రవిబాబు , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్, మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి,
యం.పి.పి ఎస్ రత్నాలమ్మ, ప్రజా ప్రతినిధులు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.ఎన్ ప్రతాప్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సి.హెచ్ కమల కుమారి, జిల్లా కార్యక్రమ పర్యవేక్షణ అధికారి(ఎన్.ఎచ్.ఏం) డా కిరణ్ కుమార్, పి.హెచ్.సి వైద్యాధికారులు, నైస్ పౌండేషన్ సంస్థ ప్రోగ్రాం కొ ఆర్డినేటర్ శిల్పా గారు ప్రోగ్రాం అధికారి జగన్నాధరావు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గున్నారు.

## పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలి.

**రాయచోటి, డిసెంబర్ 20 :**

**(ఉదయం ప్రతినిధి)**



ప్రజలు పరిశుభ్రతను జీవితశైలిగా మార్చుకోవాలని, ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యంగా పునర్వినియోగించదగిన వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిద్దామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం కలకడ లో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరిశుభ్రత అనేది ఒక్కరోజు లేదా ఒక్క నెలలో జరిగే కార్యక్రమం కాదని, అది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా మారాలని తెలిపారు. మన రాష్ట్రాన్ని, జిల్లాను, మండలాన్ని, గ్రామ పంచాయతీని, పాఠశాలలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. పరిశుభ్రత లోపిస్తే అనేక ఆరోగ్య, పర్యావరణ సమస్యలు ఎదురవుతాయని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి, ప్రతి నెల వివిధ రకాల థీమ్స్ ప్రజల్లో అవగాహన పెంచుతోందని తెలిపారు. గ్రీన్ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంపొందించడం, ప్రతి చోట చెట్లు నాటడం ద్వారా మెరుగైన వాతావరణాన్ని సృష్టించడం జరుగుతుందని వివరించారు. అలాగే, ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రత్యేక దృష్టి సారించి, పునర్వినియోగించదగిన వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల థీమ్‌గా డిస్పోజబుల్ (ఒకసారి ఉపయోగించి పారవేయదగిన) వస్తువుల వినియోగం తగ్గించి, రీయూజబుల్ వస్తువుల వినియోగాన్ని పెంచడం అనే అంశాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని, మళ్లీ మళ్లీ వాడగలిగే వస్తువులు ఉపయోగిస్తే ఆ నష్టం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. దీనికి ఉదాహరణగా రాష్ట్ర సచివాలయాల్లో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ల వినియోగాన్ని నిషేధించి, గ్లాస్ వాటర్ బాటిళ్లను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీని వల్ల లక్షల సంఖ్యలో ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం తగ్గిందని అన్నారు. ఇదే విధంగా జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీల స్థాయిలో కూడా రీయూజబుల్ వస్తువుల వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సర్క్యులర్ ఎకానమీ భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యమని తెలిపారు. ఒకే వస్తువును మళ్లీ మళ్లీ వినియోగంలోకి తీసుకురావడం ద్వారా భారీగా ఆర్థిక వనరులు ఆదా చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు ఈ సందేశాన్ని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువుల వరకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు . ప్రజలందరూ మనస్ఫూర్తిగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తే, రాబోయే తరాలకు ఒక స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్రను అందించగలమనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విద్యార్థిని విద్యార్థులు, జిల్లా కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి వర్మి కంపోస్ట్ తాయారు చేసి విధానం మరియు వాటి వినియోగాన్ని కలకడ మండలం లో తయారు చేస్తున్న పట్టు చీరలు, చీపురు కట్టల తయారుచేసి వాటిని విక్రయించే ప్రదేశాలను, విలువ తెలుసుకొని వారికి ఇంకా మెరుగుపడేందుకు కావలసిన ప్రోత్సాహకాలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రభుత్వం కళాశాల నుండి కలకడ ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి, బస్టాండ్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద మానవహారం ఆకారంలో నిలబడి స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, జి ఎస్ డబ్ల్యు ఎస్ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి, మండల తాసిల్దార్ మహేశ్వరీ, ఎంఈఓ మునేంద్రనాయక్, డిప్యూటీ ఎంపీడీఓ , ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లుఉద్యోగులు, సర్పంచ్, ప్రజా ప్రతినిధులు విద్యార్థిని,
విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం పై ర్యాలీ నిర్వహణ

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



గ్రామాలలో మరియు పట్టణాలలో 5సంవత్సరాల లోపు చిన్న పిల్లలందరికి ఈనెల 21వ తారీకున పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి వాళ్లను శాశ్వత అంగవైకల్యం నుంచి కాపాడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ కోరారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో చాగలమర్రి పట్టణం నందు పల్స్ పోలియో కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న 0-5సం. లోపు చిన్నారులందరికి డిసెంబర్ 21వ తేదీన పోలియో చుక్కలు వేయ బోతున్నామని కాబట్టి అర్హులైన 0-5సం. ల పిల్లలందరికీ పోలియోచుక్కల మందు తప్పనిసరిగా వేయించాలన్నారు. పోలియో చుక్కల నిర్వహణపై ఏఎన్ఎమ్, ఆశాలు, అంగన్వాడి టీచర్ లకు పల్స్ పోలియో గురించి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాహిర్ హుస్సేన్, ప్రభుత్వ బాలుర ఉన్నత ప్రధానోపాధ్యాయులు శాస్త్రీ,శివలక్ష్మి, హెచ్ ఈ విజయభారతి, హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.

**ఉదయం న్యూస్ వనపర్తి**



పూరిశెట్టి సురేష్ శ్రీ వాసవి సేవాసమితి జాతీయ అధ్యక్షులు. శనివారం రోజు మధ్యాహ్నంవనపర్తి జిల్లా, కలెక్టర్ ఛాంబర్ లో శ్రీ వాసవి సేవా సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాలెండర్ మల్టీ కలర్ లో మంచిగా ముద్రించినందుకు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ని అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి సేవా సమితి చేపట్టే కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని వారు చేసే సేవా కార్యక్రమాల్లో నేను కూడా పాలుపంచుకుంటానని నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు భానూరు నాగేంద్రం మారం బాలీశ్వరయ్య పూరి బాలరాజు స్వామి నీలేష్ పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# మహిళలు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ మెలకువలను నేర్చుకొని

ఆర్థిక పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్




వ్యవసాయ మార్కెటింగ్ రంగంలో స్వయం సహాయక మహిళా సంఘాలను ప్రోత్సహించడం మరియు అడ్వాన్స్ టెక్నాలజీ పరిశీలన కోసం నాబార్డు వారి ఆర్థిక సహకారంతో సొసైటీ ఫర్ కమ్యూనిటీ ఆర్గనైజేషన్ అండ్ పీపుల్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ వారు జిల్లాలోని జిల్లా సమాఖ్య, మరియు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు మొత్తం 25 మందిని మహారాష్ట్ర రాష్ట్రంలోనీ నాసిక్ లో గల సయ్యాద్రి ఫామ్స్ లను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు 3 రోజుల టూరు తో పర్యటించనున్న బృందం వాహనాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సమాఖ్య సభ్యులకు ఇదొక సువర్ణ అవకాశం అని నాసిక్ లో గల సయ్యాద్రి ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ వారు రైతు ఉత్పత్తిదారుల సమైక్య ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చేసి ఆర్థికంగా ఎలా విజయం సాధించారో ఈ క్షేత్రస్థాయి పర్యటన ద్వారా ప్రతి విషయాన్నీ క్షుప్తంగా నేర్చుకోవాలని తెలిపారు. ఆర్థికంగా ఎదగడం కోసం ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎల్డీఎం హరిబాబు, అదనపు డిఆర్డిఓ సుధీర్ బాబు, డిపిఎం వాసుదేవ్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభ్యర్థుల నిజాయతీకి ప్రాధాన్యత ఇవ్వాలి: రాష్ట్రపతి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో అభ్యర్థుల నైపుణ్యాల కంటే ముందు వారి నిజాయతీ, సమగ్రతకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పష్టం చేశారు.
ఈ రెండు లక్షణాల విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి ముఖ్య ప్రసంగం చేశారు. రాష్ట్రపతి మాట్లాడుతూ. అభ్యర్థుల్లో నైపుణ్యాలు లోపిస్తే శిక్షణ ద్వారా మెరుగుపరచవచ్చని, కానీ నిజాయతీ, చిత్తశుద్ధి లేకపోతే పరిపాలన వ్యవస్థ తీవ్ర సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. అందుకే నియామక ప్రక్రియలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ సేవలోకి వచ్చే యువత సమాజంలోని అట్టడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలనే భావన కలిగి ఉండాలని ఆకాంక్షించారు.
మహిళల పట్ల సున్నిత దృష్టి అవసరం
ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, సమస్యల పట్ల సివిల్ సర్వెంట్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్రపతి అన్నారు. అభ్యర్థుల్లో జెండర్ సెన్సిటైజేషన్‌ను పెంపొందించేలా పీఎస్సీలు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలా చేస్తే ప్రభుత్వ పథకాలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయని ఆమె అభిప్రాయపడ్డారు.
నిష్పాక్షికత, స్థిరత్వం, నిరంతరత వంటి లక్షణాలు ప్రభుత్వ పాలనకు అందించేది శాశ్వత కార్యనిర్వాహక వర్గమేనని తెలంగాణ ఆమె పేర్కొన్నారు. ఈ కీలక బాధ్యతగల అధికారులను ఎంపిక చేసే బాధ్యత పబ్లిక్ సర్వీస్ కమిషన్లదేనని గుర్తు చేశారు. మారుతున్న సాంకేతిక పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయాలని రాష్ట్రపతి సూచించారు. 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించడంలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకానికి తూట్లు


ఉదయం న్యూస్:-



ఉపాధికి హామీ ఇచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇకపై తన పేరు రూపు మార్చుకోబోతుంది ఆదిశగా రూపొందించిన బిల్లుని కేంద్రం పార్లమెంట్ సభ్యులకు అందజేసింది ఇందులో ప్రతిపాదనలు ఇంతవరకు ఉన్న హామీని నీరు కార్చేదిగా ఉన్నాయి వంద రోజుల పని దినాలకు బదులు 125 రోజులు పని కల్పిస్తామని చెప్పడం ఒక్కటే బాగుంది ఈ పథకాన్ని డిమాండ్ ఆధారంగా కాకుండా సరఫరా ఆధారంగా చేయడం ఇప్పుడు చేస్తున్న పెద్ద మార్పు అంటే ఇప్పటిలా మా ఊరికి ఈ పని ఇంతమందికి ఉపాధి కల్పిస్తూ ఇన్ని రోజులకు అవసరం అని చెప్పే కేంద్రం మంజూరు చేయడం కాదు కేంద్రం ఇచ్చిన బడ్జెట్ మేరకు కేంద్రమే గుర్తించిన ప్రాంతంలో ఆ పని పూర్తి అయ్యేలా చూడటమే ఈ మార్పు వల్ల స్థానికులకు ఆ రాష్ట్రాలకు డిమాండ్ చేసి స్వేచ్ఛ లేదు పైగా కేంద్రం ఇస్తున్న నిధులను 60 శాతానికి తగ్గించడం రాష్ట్రం బాట 40 శాతానికి పెంచడం దీంతో రాష్ట్రాలపై ఆర్థిక భారంతో పాటు అమలులో ఉదాసీనత సర్దుబాటు ధోరణి పెరుగుతుంది ఇంతకుముందు వ్యవసాయ పనుల సీజన్లో కూడా ఈ పథకం ఉండటంవల్ల వ్యవసాయ కార్మికులకు డిమాండ్ ఉంది మెరుగైన వేతనాలు దక్కేవి ఇప్పుడు ఆక్సిజన్ లో ఈ పథకం ఉండదు ఉదారంగా నిధులు కేటాయించి పటిష్టంగా అమలు చేయడం ద్వారా గ్రామీణ భారతాన్ని ఆదుకోవాల్సిన కేంద్రం ఈ మార్పులతో ఏ ఫలితాన్ని ఆశిస్తుందో తెలియడం లేదని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్టుకూరు తెలుగుదేశం నాయకుడు మిట్టీ సురేష్ వాపోయారు అన్ని రాష్ట్రాన్ని ఒకే ఘాటున కట్టకుండా అమలులో మంచి పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలకు ఆదాయం తక్కువ ఉన్న రాష్ట్రాలకు పాత పద్ధతిలో 90% నిధులు కేటాయించిన బాగుంటుంది ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి వికసిద్భారత్ అన్నది బిల్లు పేరులనే కాకుండా చట్టం స్ఫూర్తిలో కనపడాలని తెలుగుదేశం నాయకుడు మిట్టీ సురేష్ అభిప్రాయపడ్డారు

## తెలుగు యువత మండల అధ్యక్షుడిగా బకాడి వీరేష్

హొళగుంద ఉదయం న్యూస్



మండల తెలుగు యువత మండల అధ్యక్షునిగా శనివారం బకాడి వీరేష్ నియమితులయ్యారు. తన సేవలను గుర్తించి తెలుగు యువత మండల అధ్యక్షునిగా నియమించిన ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు వీరేష్ ను పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు అభినందించారు.

## ఆన్లైన్ సేవతో తరిస్తున్న మద్దిలేటి స్వామి భక్తులు

బేతంచర్ల, ఉదయం న్యూస్:



బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారుల వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు ఆన్లైన్ సేవలను ప్రారంభించారు. దీని ద్వారా భక్తులకు స్వామివారి సేవలను అత్యంత దగ్గర చేసేందుకు ఈ విధానము ఉపయోగపడుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ విధానం ద్వారా సుదుర్గ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సైతం స్వామివారి సేవలను అత్యంత దగ్గర చేయడానికి ఈ విధానము చాలా అణువుగా ఉంటుందని తెలియజేశారు. ఈ సేవలు ఇప్పటికే భక్తులకు అందుబాటులో కి తెచ్చామని ఆన్లైన్ సేవలను ఉపయోగించుకుంటున్న భక్తులు తమ ఆనందాన్ని వెళ్లిబుచ్చుతున్నారు. ఆన్లైన్ సేవలు ప్రారంభించిన టువంటి ఉపక్ కమిషనర్ కు మద్దిలేటి స్వామి భక్తులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## హిందూ ముస్లిం ఐక్యత దినోత్సవం నిర్వహించిన ప్రజా సంఘాలు

### స్వతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు

### రాంప్రసాద్ బిస్మిల్- అష్ఫాక్ కుల్లా ఖాన్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి - ప్రజా సంఘాల డిమాండ్

బద్వేలు ఉదయం ప్రతినిధి




బద్వేల్ పట్టణం నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యాలయం నందు శుక్రవారం ఉదయం 11 గంటలకు స్వతంత్ర సమరయోధులు రాంప్రసాద్ బిస్మిల్ -
అష్ఫాఖ్ కుల్లా ఖాన్ లా 98 వ వర్ధంతికి ఆవాజ్ కమిటీ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది ,ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వచ్చేసిన ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు పి,చాంద్ బాషా,ఆర్యవైశ్య వర్తక సంఘం బద్వేల్ పట్టణ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, మహనీయుల ఆశయ సాధన వ్యవస్థాపకులు బద్వేల్ గురుమూర్తి ,బద్దల కళా పీఠం అధ్యక్షులు సాంబశివ రెడ్డి,
మాట్లాడుతూ భారతదేశం బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి మాతృభూమిని విముక్తి చేయాలని తపన ఇరువురికి ఏర్పడింది,ఇరువురు చదువుని మధ్యలోనే స్వస్తి పలికి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలిగించాలని హిందుస్థాన్ పబ్లికేషన్ అనే సంస్థలు చేరి
జాతీయోద్యమ చరిత్రలో ఉత్తేజ పూరితమ్మె నారు ,భారత ప్రజలను పీడించి పన్నులు వసూలు చేసి ఆ ఖజానాను బ్రిటిష్ అధికారులు తమ దేశమును తీసుకుని వెళ్లే దానికి సిద్ధం కాగా ఈ ఖజానా భారత ప్రజల నుండి పీడించి వసూలు చేసినారు అని ఇది భారత ప్రజలకే చెందాలని కొంతమంది విప్లవకారులు మొండి పట్టు పట్టారు కాకోరి రైలు సంఘటన' బిస్మిల్ నాయకత్వంలో జరిగింది. ఈ సంఘటనలో పాల్గొనడం అష్ఫాఖుల్లా ఖాన్‌కు ఇష్టం లేదు. బాల్య థలో ఉన్న విప్లవోద్యమానికి ఇది గొడ్డలిపెట్టు కాగలదని ఆయన తన సహచరులకు, నాయకుడు బిస్మిల్‌కు నచ్చచెప్పేందుకు విఫల ప్రయత్నం చేశాడు. అత్యధికుల అభిప్రాయాన్ని గౌరవించే ప్రజాస్వామిక వాది అఫ్ఫాఖుల్లా చివరకు ఉమ్మడి నిర్ణయాన్ని అంగీకరించక తప్పలేదు. కాకోరి రైలు సంఘటన నేరభారాన్ని, ఆ నేర బాధ్యతను పూర్తిగా తాను స్వీకరిస్తూ ఒప్పుకోవడం జరిగింది,
అష్ఫాక్-బిస్మిల్ మిత్రద్వయం మాతృభూమి విముక్తి పోరాటంలో కలసి మెలసి పాల్గొనటం మాత్రమే కాకుండా కంటక ప్రాయమ్మెన ఆ మార్గంలో ఎదురైన అన్ని కష్ట నష్టాలతోపాటు చివరకు ఉరిశిక్షలను కూడా సంతోషంగా స్వీకరించి చిరస్మరణీయులయ్యారు. చివరి రోజుల్లో కూడా మత ప్రసక్తి లేకుండా భారతీయులంతా కలసిమెలసి ఉండాల్సిందిగా అష్ఫాఖుల్లా ఖాన్ ప్రజలను కోరారు. 1927 డిసెంబరు 19న ఆయనను ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాదు జైలులో ఉరి తీస్తారనగా, డిసెంబరు 16న జైలు నుండి దేశవాసులను ఉద్దేశిస్తూ ఒక లేఖ రాశాడు. ఆ లేఖలో, 'భారతదేశ సోదరులారా మీరు ఏ మతానికి, సంప్రదాయానికి చెందిన వారైనా సరే, దేశసేవలో కృషిచేయండి. వృధాగా పరస్పరం కలహించకండి. అన్ని పనులూ ఒకే లక్ష్యాన్ని సాధించేందుకు సాధనాలు. అలాంటప్పుడు ఈ వ్యర్థపు కొట్లాటలూ, కుమ్ములాటలు ఎందుకు ఐకమత్యంతో దేశంలోని దొరతనాన్ని ఎదిరించి స్వతంత్రం తీసుకొని రావాలన్నారు చివరగా అందరికి నా సలాం. భారతదేశం స్వతంత్రమగుగాక. నా సోదరులు సుఖంగా ఉందురు గాక అంటూ తన ఆకాంక్షను వ్యక్తం చేశారు,చివరకు నేటి దినం ఫైజా బాదు జైల్లో ఇద్దరికీ ఉరిశిక్ష విధించారు,వీరు చేసిన త్యాగాలను చరిత్రను ప్రభుత్వం, విద్యార్థుల పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్, అబ్దుల్ సత్తార్ ,ఎస్,అన్వర్ భాష , సిఐటియు జిల్లా కార్యదర్శి కె, శ్రీనివాసులు , ఎన్, గేంద్రబాబు, ఎం, కొండయ్య ,వృత్తిదారుల సంఘం బద్వేల్ పట్టణ కార్యదర్శి జి, నాగార్జున ,కెవిపిఎస్ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఎస్, రాయప్ప ,దళిత సంఘం నాయకులు కె, మురళి, టెలిఫోన్ బాలయ్య ,ముస్లిం నాయకులు సలీం మౌలానా,అంజాద్ ,రఫీ , ఆవాజ్ నాయకులు ఎస్ రహీం ,కేబి రసూల్ ,ఖాజా గౌస్ ,అల్లా బకాష్ ,షావలి ,కమల్ భాష ,ప్రభాస్ ,నాగూర్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధిహామీ చట్టసవరణ బిల్లు రద్దు చేయాలి......

### రద్దు పై ఆందోళన ఉధృతం...

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి వీరశేఖర్

ఉదయం న్యూస్: దేవనకొండ డిసెంబర్ 20



ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని దీనిని ఐక్యంగా పోరాటాల ద్వారా ఎదుర్కొంటామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ పేర్కొన్నారు... ఉపాధి హామీ పథకం చట్ట సవరణ బిల్లు ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన లో భాగంగా సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేవనకొండ మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ భాషా అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేయాలని కుట్రలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి వి బి జి రామ్ జి గా పేరు మార్పు చేయడానికి పార్లమెంటులో ఆమోదం పెట్టడం దారుణం అన్నారు, ఉపాధి జీవించే హక్కులో భాగమని గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు 2005లో వామ పక్ష పార్టీ లు ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వం ఆనాడు చట్టం చేయడం జరిగిందని, వీటి మూలంగా గత 20 సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు వలసలు వెళ్లకుండా తామున్న గ్రామంలోనే ఉపాధి పనులు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని అటువంటి చట్టాన్ని నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు ,ఇప్పటివరకు కేంద్రం 90% నిధులు ఇస్తుండగా దానిని 60 శాతానికి కుదించిందని మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపిందని దీనివల్ల రాష్ట్రాలు భరించలేక ఉపాధి కల్పన నీరుగారే ప్రమాదం ఉందని వారు తెలియజేశారు, భారతదేశానికి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం బిజెపి వైఖరి వెల్లడైందన్నారు, రాష్ట్రంలోని టిడిపి జనసేన వైఎస్ఆర్సిపి పార్టీలకు చెందిన ఎంపీలు చట్ట సవరణకు ఆమోదం తెలపడం పేదలకు ద్రోహం చేయడం తప్ప మరోటి కాదన్నారు, ఉపాధి పనుల్లో యంత్రాల ప్రవేశాన్ని కల్పించడం కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం తప్ప మరోటి కాదన్నారు ఉపాధి హామీ చట్ట సవరణ వెంటనే విస్తరించకపోతే గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు ఉపాధి హామీ చట్ట సవరణను ఉపసంహరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని పేర్కొన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేయాలని కుట్రలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి వి బి జి రామ్ జి గా పేరు మార్పు చేయడానికి పార్లమెంటులో ఆమోదం పెట్టడం దారుణం అన్నారు, ఉపాధి జీవించే హక్కులో భాగమని గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించేందుకు 2005లో వామ పక్ష పార్టీ లు ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వం ఆనాడు చట్టం చేయడం జరిగిందని, వీటి మూలంగా గత 20 సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు వలసలు వెళ్లకుండా తామున్న గ్రామంలోనే ఉపాధి పనులు చేసుకునేందుకు అవకాశం ఏర్పడిందని అటువంటి చట్టాన్ని నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు ,ఇప్పటివరకు కేంద్రం 90% నిధులు ఇస్తుండగా దానిని 60 శాతానికి కుదించిందని మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపిందని దీనివల్ల రాష్ట్రాలు భరించలేక ఉపాధి కల్పన నీరుగారే ప్రమాదం ఉందని వారు తెలియజేశారు, భారతదేశానికి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం బిజెపి వైఖరి వెల్లడైందన్నారు, రాష్ట్రంలోని టిడిపి జనసేన పార్టీకి చెందిన ఎంపీలు చట్ట సవరణకు ఆమోదం తెలపడం పేదలకు ద్రోహం చేయడం తప్ప మరోటి కాదన్నారు, ఉపాధి పనుల్లో యంత్రాల ప్రవేశాన్ని కల్పించడం కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం తప్ప మరోటి కాదన్నారు ఉపాధి హామీ చట్ట సవరణ వెంటనే విస్తరించకపోతే గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పాండురంగడు అశోక్ రైతు సంఘం మండల కార్యదర్శి సూరి, సీనియర్ నాయకులు యూసుఫ్ భాషా, బజారి ,కె.పి రాముడు, గాజుల శ్రీనివాసులు డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, శ్రీనివాసులు, కె.వి నాగేంద్ర, సుధాకర్, రవీంద్ర, వీరేంద్ర, నాయుడు, జిఎన్ఆర్ నాగేంద్ర, అనిల్ కుమార్ ,లక్ష్మి రెడ్డి, ఏలియా, రంగస్వామి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు




## మహాత్మా గాంధీ పేరుతొలగించటం దుర్మార్గం.

బద్వేలు ఉదయం ప్రతినిధి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని, మహాత్మా గాంధీ పేరును తొలగించి జి రామ్ జి అనే పేరు చేర్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శనివారం బద్వేల్ పట్టణం,మైదుకూరు రోడ్డు గాంధీ విగ్రహం దగ్గర సిఐటియు,డివైఎఫ్ఐ, కెవిపిఎస్,ఆవాజ్ సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గాంధీ విగ్రహాన్ని మంచినీటితో శుద్ధి చేసి, పూలమాల వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటినుండి ఉపాధి హామీ చట్టాన్ని ఎలా నిర్వీర్యం చేయాలని ఆలోచిస్తూ ఉందని, ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడమే పనిగ పెట్టుకుని ప్రతి బడ్జెట్ నందు నిధుల కోత పెడుతుందని, నేడు ఏకంగా మహాత్మా గాంధీ పేరుని తొలగించి
జి రామ్ జి అని పేరు చేర్చి మతపు రంగు పులుమే ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. 2005 చట్టం ప్రకారం వ్యవసాయ పనులు లేని రోజుల్లో ఏడాదిలో వంద రోజులు ఎప్పుడైనా పని పొందే హక్కు ఉందని, ప్రస్తుతం అది లేకుండా పోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 90% నిధులు కేంద్రం 10% నిధులు రాష్ట్రం భరించేదని ప్రస్తుత మార్పు వల్ల 60% శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించేలా మార్పు చేశారని దీనివల్ల 2,800/- కోట్ల రూపాయలు రాష్ట్రం మీద భారం పడుతుందని వారు తెలిపారు. 125 రోజులకు పని పెంచినట్లు కేంద్రం చెబుతున్న అందుకు తగ్గ నిధులను కేటాయించలేదని వారన్నారు. గ్రామీణ పేదలకు వలసల నివారణకు ఎంతగానో ఉపయోగపడే ఈ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేస్తుందని అందులో భాగంగానే పేరు మార్పుతో పాటు అనేక వ్యతిరేక మార్పులను తెచ్చిందని వారు దుయ్యబట్టారు.

## కోహెడ సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్ ఘన సన్మానం:

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



కోహెడ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కొహెడ సర్పంచ్ గా ఘన విజయం సాధించిన బందేల సుజాత, బాలకిషన్ మర్యాదపూర్వకంగా కలిసి, స్వీట్, శాలువాతో ఘన సన్మానం చేసిన ముస్లిం మైనారిటీ మహిళల తరపున శుభాకాంక్షలు తెలియజేసిన కోహెడ గ్రామ మైనార్టీ మహిళ నాయకురాలు.
బందెల సుజాత, బాలకిషన్ ను మైనారిటీలకు అన్ని విధాలుగా సహాయపడాలని కొహెడ ముస్లిం మైనారిటీ మహిళా నాయకురాలు కోరారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

లి పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీను నిర్వహించిన వైద్యాధికారులు.

తుగ్గలి:ఉదయం న్యూస్:




నిండు జీవితానికి రెండు చుక్కలతో పోలియోను తరిమికొట్టవచ్చని వైద్యాధికారులు తెలియజేశారు. శనివారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కిరణ్,ఆయుర్వేద వైద్య అధికారి అమర్నాథ్ లు వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థుల ద్వారా పల్స్ పోలియో చుక్కలపై అవగాహన ర్యాలీను నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ప్రధాన రహదారి మీదగా తహసిల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులతో పల్స్ పోలియో చుక్కలపై అవగాహన ర్యాలీలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ డిసెంబర్ 21,ఆదివారం రోజున ఐదు సంవత్సరాలలోపు గల చిన్నారులు తమ సమీపంలోని గల ఆరోగ్య కేంద్రాల వద్ద,అంగన్వాడీల వద్ద పల్స్ పోలియో చుక్కలను వేయించుకోవాలని తెలియజేశారు. ఐదు సంవత్సరాల లోపు గల చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలను వేయించి పోలియో రహిత రాష్ట్రంగా మార్చడానికి కృషి చేయాలని వారు తెలియజేశారు. 21వ తేదీన అందుబాటులో లేని చిన్నారులకు 22,23 తేదీలలో వైద్య బృందాలు ఇంటి వద్దకు వచ్చి పోలియో చుక్కలను వేస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వెంకటరమణయ్య,పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్వైజర్ నాగమ్మ,హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు,కార్యదర్శి పద్మావతి, వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్,తుగ్గలి ఆశా కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో ముందడుగు..

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కడప నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్లో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శరెడ్డెప్పగారి మాధవి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఉపాధి కల్పన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఫలితాలు ఇస్తున్నాయని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాధవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లోమడా చంద్రమోహన్ రెడ్డి , 19వ డివిజన్ ఇంచార్జ్ రాణి తదితరులు పాల్గొన్నారు.

## పది నూతన అంబులెన్స్ లను ప్రారంభించిన -అరకు ఎంపీ గుమ్మ తనూజ రాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా (పాడేరు) : 20.12.2025**



అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ మరుమూల ప్రాంతాల నుండి రోగులకు తరలించుటకు, సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను అప్పటి రాజ్యసభ సభ్యులు డాక్టర్ వి. విజయసాయి రెడ్డి పార్లమెంట్ నిధుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన 10 నూతన అంబులెన్స్ లను సమకూర్చి అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి గుమ్మ తనూజ రాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఈరోజు పాడేరులోని ఐ.టి.డి.ఏ (%×ుణూ%) కార్యాలయం ఆవరణలో ప్రారంబించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొని అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి గుమ్మ తనూజ రాణి గారు మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలను అత్యవసర సమయాల్లో సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్ లు ఎంతో దోహదపడతాయని గిరిజన ప్రాంత ప్రజలు,రోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ గారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్ లు ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్ లు ఏర్పాటు జరిగిందని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ఇప్పటికే పి.హెచ్.సి అంబులెన్స్ లు, 108 అంబులెన్స్ సేవలు, 102 (తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్) వాహన సేవలు, 104 వాహన వైద్య శిభిరాలు, బైక్ అంబులెన్స్ సేవల ద్వార రోగులను సకాలంలో ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుచున్నదని అన్నారు.

ఈ కార్యక్రమానికి శ్రీ మత్యరాస విశ్వేశ్వరరాజు గారు శాసన సభ్యులు పాడేరు నియోజకవర్గం, ఏం.ఎల్.సి డా. కుంబ రవిబాబు గారు, శ్రీమతి గిడ్డి ఈశ్వరి మాజీ శాసన సబ్యులు పాడేరు నియోజకవర్గం, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ గారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ గారు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.ఎన్ ప్రతాప్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. సి హెచ్ కమల కుమారి, జిల్లా కార్యక్రమ పర్యవేక్షణ అధికారి(ఎన్.ఎచ్.ఏం) డా కిరణ్ కుమార్, పి.హెచ్.సి వైద్యాధికారులు, పాడేరు యం.పి.పి శ్రీమతి ఎస్ రత్నాలమ్మ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శనివారం రోజున చెన్నకేశవ స్వామి కు ప్రత్యేక పూజలు

**జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా ప్రత్యేక పూజలు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలిలో గల పురాతన దేవాలయమైన చెన్నకేశవ స్వామి కు శనివారం రోజున వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముందస్తుగా శనివారం రోజున ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి,వైయస్సార్సీపి నియోజకవర్గ ఐటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి లు చెన్నకేశవ స్వామికు పూలమాలను ధూప దీప నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరు మీద ప్రత్యేక అర్చనలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలియజేశారు. త్వరలో రాబోవు పంచాయితీ ఎన్నికలలో వైసీపీ పార్టీ సత్తా చాటుతుందని వారు తెలియజేశారు. ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు మండల కేంద్రమైన తుగ్గలి నందు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నింటి దామోదర్ రెడ్డి,చిన్నింటి శ్రీనివాస రెడ్డి,ప్రహ్లాద రెడ్డి,భాస్కర్ రెడ్డి,చిన్నింటి ఈశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తంగడిదోన రంగారెడ్డి,ముక్కెళ్ల శేషప్ప, హొటల్ రామంజి,ఎర్రి స్వామి,కంబగిరి, బంగారు రంగన్న,బంగారు గోవిందు, పింజరి హసేని,పింజరి రజాక్,ఆటో ముని,దళాలి లాలప్ప తదితర వైఎస్ఆర్సిపి శ్రేణులు,తుగ్గలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరుకున్న ఆదోని జిల్లా సాధన జేఏసీ రిలే నిరాహార దీక్షలు

**నిరాహార దీక్షలకు మద్దతుగా దివ్యాంగుల సాధికారత ఫారం (డి ఈ ఎఫ్)**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో 11వ రోజుకు చేరుకున్న ఆదోని జిల్లా నిరాహార దీక్షలు ఈరోజు ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో దివ్యాంగుల సాధికారత ఫారం డిఈఎఫ్ నాయకులు నిరాహార దీక్షలకు మద్దతు తెలిపి నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది ఈ దీక్షలను ఉద్దేశించి డిఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతమైన ఆదోని జిల్లాగా చేయాలని ఆదోని జిల్లా చేస్తే వలసల భారం తగ్గుతుంది అని మన పశ్చిమ ప్రాంతంలో దేశంలో ఎక్కడా లేనటువంటి నిరక్షరాస్యత మన ప్రాంతంలోనే కొట్టుమిట్టాడుతూ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా జిల్లా అయిందంటే మన ప్రాంతానికి పరిశ్రమలు రావడం జరుగుతుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు అవకాశం ఉంటుందని మన ఆదోని ప్రాంతం నుండి కర్నూలు ప్రాంతానికి వెళ్లాలంటే 150 కిలోమీటర్లు ఉండడం జరుగుతుంది ఎన్ని కిలోమీటర్లు ఉండటం వలన ప్రజలకు పశ్చిమ ప్రాంతంలో ఏవైనా ప్రమాదాలు జరిగిందంటే కర్నూల్ నగరానికి తీసుకు వెళ్లేసరికి మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అదే ఆదోని జిల్లా అయిందనుకో వివిధ వైద్యానికి సంబంధించినటువంటి అభివృద్ధి చెందడం జరుగుతుందని మన ప్రాంతంలో పనులు లేక ప్రజలు వలసలకు వెళ్లడం జరుగుతుంది పిల్లను ఎక్కడ వదిలే వెళ్లాలో అర్థం కాక వారి చంటి పిల్లలతో సహా వలసలకు తీసుకువెళ్లడం జరుగుతుంది ఇలా పిల్లల్ని తీసుకొని వెళ్లడం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోవడం జరుగుతుందని వారు అన్నారు జిల్లా వచ్చిందంటే ఈ ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి పదంలో నడుస్తాయని వారు ఆశా భావన వ్యక్తం చేశారు ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఆదోని జిల్లా చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు వెంకటేశ్వర్లు రామకృష్ణ ఎర్రి స్వామి చిన్నప్ప రామదాసు రంజాను విజయ్ నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం నగర పంచాయతీ కమిషనర్

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యమని నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ అన్నారు. శనివారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బేతంచర్ల పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఫజల్ రెహమాన్ మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే రోగాల బారిన పడతామని ఆయన సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం రద్దుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు

**గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్**

**(అరకులోయ ఉదయం న్యూస్)**

కేంద్ర ప్రభుత్వం 2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకొచిందని ఉపాధి హామీ చట్టం రద్దయితే ఆదివాసులకు గ్రామీణ ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కిల్లో జగనాథం ఆధ్వర్యంలో అరకులోయ మండలం శరభగుడలో నిరసన చేపట్టారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఉపాధి హామీ చట్టం సవరణ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ లేకుండపోతుందని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందన్నారు. కొత్త చట్టం ద్వారా ఎటువంటి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తారని పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా పనులు జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని, ఈ నెలల్లో వ్యవసాయ పనులు పెద్దగా వుండవని అలాంటప్పుడు 60 రోజుల పని కుదింపు ఎందుకని రైతుల పంటలకు గిట్టుబాటు ధర, పంట పెట్టుబడి కల్పించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం రైతుల సమస్యలకు ఉపాధి పనులను కారణంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనితో కాఫీ తోటల అభివృద్ధికి పీఎం జన్మన్ హౌసింగ్ పథకం నిర్మాణానికి పనిదినాలు కల్పిస్తున్నారని పోడుభూమి పట్టా ఉన్నవారికి 150 రోజులు పాటు పని కల్పిస్తున్నారని ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమని పనులను నాలుగు రకాలుగా విభజించి యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చనున్నారని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాల్లో ఎక్కువ వేతనాలుంటే, అవే కనీస వేతనాలుగా ఉండాలని గత బిల్లులో పేర్కొన్నారని ఇప్పుడు కొత్త బిల్లులో దాన్ని రద్దు చేస్తున్నారని ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలనే నిబంధన కూడా తొలగించారని పేర్కొన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికులు, ఆదివాసీలు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు టి హరి సహదేవ్ ప్రసాద్ గోపి రాము బిదేసి నిల్లో పరశురాం నీలాంబర్ దొన్ను మహేష్ మోహన్ చంప కొండమ్మ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ...

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

పోరుమామిళ్ల కృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు. శ్రీశ్రీ భగవాన్ పుట్టపర్తి సాయిబాబా శతజయంతి వేడుకల సందర్భంగా కృష్ణ శారద డిగ్రీ కళాశాల లో వ్యాసరచన పోటీ లు. శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో మొదటి బహుమతి . బి. అఖిల సౌజన్య. రెండవ బహుమతి కె గురు మహేశ్వరి. మూడవ బహుమతి .షేక్ నజీమున్నిసా. మెమెండో. ప్రశంసా పత్రం. కృష్ణ శారద డిగ్రీ కళాశాల విద్యార్థులు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ. శ్రీ పుట్టపర్తి సాయిబాబా భగవంతుని స్వరూపమని ఆయన. వైద్యం. విద్య. తాగునీటి సమస్యపై రెండు తెలుగు రాష్ట్రాల్లో వేల కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల అవసరాలకు ఇబ్బందులు పడకుండా చేయడం జరిగిందని. సామాన్య ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యి చనిపోతుంటే .వారికి ప్రత్యేక ఆసుపత్రులను నిర్మించి ఎంతో మంది నిరుపేదలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు. ఇతర ఆపరేషన్లు. చేసి ప్రాణాలను కాపాడడం జరిగింది అని. విద్య కోసం అనేక మెడికల్ ఇంజనీరింగ్ డిగ్రీ కళాశాలలను స్కూళ్లను . ఏర్పాటు చేసి పేద విద్యార్థిని విద్యార్థులకు అవకాశం కల్పించా రూ అని. భారతదేశంలోనే కాక ప్రపంచంలో నీ.120 దేశాల్లో లక్షలాదిమంది ఆయన భక్తులు ఉన్నారని. దేశ ప్రధానులు. రాష్ట్ర ప్రతులు. ముఖ్యమంత్రులు. ఇతర దేశ ది. నేతలు. అధ్యక్షులు ఎంతోమంది సాయిబాబా గారిని. దర్శించుకుంటున్నారని. ఆయన మహిమల వల్ల ఎంతోమంది ప్రయోజకులయ్యారని. ఆయన ఆశీస్సులు పొందిన వారికి మంచి జరుగుతుందనే నమ్మకంతో కోట్లాదిమంది భక్తుల విశ్వాసం అని నాగార్జున రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ ప్రభాకర్. యోగేశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి. అమర్నాథ్ రెడ్డి. పాల్గొన్నారు.

## జీ రాం జీ పేరుతో తెచ్చిన కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి


**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని రద్దుచేసి ఆ స్థానంలో జీ రాం జీ పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు రంగరాజు,రైతులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాశి,జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జీ రాం జీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని, 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు,సామాజిక న్యాయం,ఆర్థిక స్వాతంత్రంతో పాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించిందని వారు తెలియజేశారు. వలసలు నివారించడంలో చట్టం పేదలకు ఎంతో దోహదపడిందని, లక్షలాది ఎకరాల పేదల భూమి అభివృద్ధి జరిగిందని,కరోనా సమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ఉపాధిహామీ చట్టం కోట్లాది మందికి ఉపాధి చూపించి అన్నం పెట్టిందని వారు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ నందు వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ మరియు 90:10 ను రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40% నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73,74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జీ రాం జీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని వారు తెలియజేశారు. కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండువందల రోజులు పని దినాలను కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని,నూతనంగా తెచ్చిన జీ రాం జీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి నిరుపేద ప్రజల ఆవేదనను గుర్తించాలని వారు తుగ్గలి తహసిల్దారు రవికు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చంద్రయ్య,మూర్తి,సర్వేశ్,బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ తో బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ భేటీ

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష ని బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించాము. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి తమ పూర్తి సహకారం ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు. అనుభవం, మంత్రి మార్గదర్శకత్వంలో బద్వేల్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో అగ్రగామిగా నిలపడమే మా లక్ష్యం.

## రాయలసీమ-ప్రకాశం జిల్లాల అభివృద్ధికి స్పష్టత అవసరం

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి హార్టికల్చర్ మిషన్ కింద నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కోరడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి స్వాగతించారు. శనివారం నంద్యాల సమితి కార్యాలయంలో కార్యవర్గ సభ్యులతో జరిగిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..

హార్టికల్చర్ హబ్ ద్వారా చేపట్టే మౌలిక సదుపాయాల నిర్మాణాలు రైతుల జీవనాన్ని మార్చగలవన్న ముఖ్యమంత్రి గారి ప్రకటన రాయలసీమ ప్రజల్లో ఆశలు రేకెత్తించిందని పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్లో పూర్వోదయ పథకం కింద ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ల అభివృద్ధికి, రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న వెనకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని విమర్శించారు. ఇది హార్టికల్చర్ మిషన్ అమలుపై రాయలసీమ వాసుల్లో అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉందని ముఖ్యమంత్రి కేంద్రానికి నివేదించడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత అభివృద్ధి ప్రణాళికల్లో జరిగిన లోపాల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్రమంగా దిగజారిందన్న భావన బలపడుతోందనీ.. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా రాయలసీమలో ఇప్పటికే నిర్మిత ప్రాజెక్టులతో పంటపొలాలకు నీటి కనెక్టివిటీకి స్వల్ప నిధులు కూడా కేటాయించలేని పరిస్థితి నెలకొందని వివరించారు. అలగనూరు రిజర్వాయర్, అన్నమయ్య ప్రాజెక్టు వంటి కీలక ప్రాజెక్టుల పునరుద్ధరణకు అనేక సంవత్సరాలుగా నిధులు కేటాయించకపోవడం, అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టులో ఏర్పడిన లోపాలను సరిదిద్దేందుకు అవసరమైన నిధుల కేటాయింపులో కూడా నిర్లక్ష్యం కనిపిస్తోందని ఇది అత్యంత దురదృష్టకరమని విమర్శించారు.

ప్రస్తుత పరిస్థితి 'పులి మీద సవారీ' చేసినట్టుగా మారుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఒక శ్వేతపత్రంను వెంటనే విడుదల చేయాలని బొజ్జా ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రజల ముందుకు తీసుకురావాలనీ..అలాగే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన సమగ్ర చర్చలు జరపాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలో జరిగిన తప్పులను సకాలంలో సరిదిద్దకపోతే మరింత నష్టపోయే ప్రమాదం ఉందనీ.. అలాంటి పరిస్థితి రాకముందే ప్రభుత్వం మేల్కొని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా దృఢ నిర్ణయాలు తీసుకోవాలని దశరథరామిరెడ్డి సూచిస్తూ, ముఖ్యమంత్రి గారికి ఒక విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, చెరుకూరి వెంకటేశ్వరనాయుడు, ఏరువ రామచంద్రారెడ్డి, న్యాయవాది అసదుల్లా, మనోజ్ కుమార్ రెడ్డి, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, పట్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రోగులకు అవగాహన

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం డెంగీ వ్యాధి పై ప్రజలకు రోగులకు అవగాహన కల్పిస్తూ వైద్యాధికారులు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ నరసింహ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శివచంద్రారెడ్డి మాట్లాడుతూ.. డెంగీ వ్యాధి ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# శాంతి కాలనీలో అన్నదానం చేస్తున్న జన చైతన్య సమితి కార్యదర్శి సాంబశివరావు

పెదకూరపాడు,డిసెంబర్ 20



పేదవారి ఆకలి తీర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,రోజంతా శ్రమించేది అన్నం కోసమేనని జన చైతన్య సమితి(జె సి ఎస్) స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు అన్నారు. పల్నాడు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడుకు చెందిన బోరుగడ్డ కళ్యాణి ఇంటి వద్ద జరిగిన కార్యక్రమంలో భోజనం మిగిలినట్లు పమిడిపల్లి శ్రీనివాసరావు జన చైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ టీమ్ కు తెలిపారు.మిగిలిన భోజనాన్ని సేకరించి పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లురు శాంతి కాలనీలో శనివారం జె సి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ఆహార వృధా చేయవద్దని మిగిలి ఉంటే సమాచారం ఇవ్వండని అన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ సంస్థ ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు,దాసరి విజయ్ బెన్నిబాబు,కాలనీ పెద్దలు కిన్నెర అంజయ్య, గంధం వీర్లంక తదితరులు ఉన్నారు

# పోలీస్ స్టేషన్ లో "సివిల్ "సెటిల్ మెంట్లు.?

అనంతపురం జిల్లా, తాడిపత్రి పెద్ద పప్పూరు: ఉదయం న్యూస్



సివిల్ విషయాల్లో పోలీస్ ఆడియో వైరల్ బయటకు పొక్కకుండా జాగ్రత్తలు,యువ రైతుకు బెదిరింపులు. అనంతపురం జిల్లా,తాడిపత్రి, పెద్ద పప్పూరు మండలలో ఓ పోలీస్ అధికారి సివిల్ విషయాలలో యతేచ్ఛగా జోక్యం.

పెద్ద పప్పూరు ఓ పోలీస్ అధికారి అవినీతి బాగోతం? బయటపెడితే అక్రమ కేసులు పెడతాను అంటు బెదిరింపులు.మండలంలో వ్యవసాయ భూములు ఎవరు ఎవరికీ అమ్మాలన్న, కొనాలి అన్నా ఆయన అనుమతి తప్పనిసరి అంటు ఆర్డర్స్ జారీ.న్యాయం కోసం స్టేషన్ కి వెళ్లిన యువ రైతు ని దూర్భాసలాడి బెదిరింపులు.ఉన్నత స్థాయి అధికారుల మాటల్ని,కోర్ట్ ఆర్డర్స్ ని సైతం లెక్క చేయకుండా సివిల్ విషయాలలో జోక్యం. మోటార్, స్టార్టర్ దొంగలించారని 112 కి ఫోన్ చేసిన, పైపులు ధ్వంసం చేసారని కంప్లైంట్ ఇచ్చిన కేసు నమోదు చేయడం లేదు అంటు రైతు కన్నీటి ఆవేధనతో మీడియా ముందుకు.చీని చెట్లు ఎండి పోతాయని మొర పెట్టుకున్న పచ్చి భూతులతో రెచ్చిపోయిన ఆ పోలీస్ అధికారి.దయచేసి ఈ విషయం పైన రైతులకి న్యాయం చేయగలరని జిల్లా కలెక్టర్, ఎస్పీ సోషియల్ మీడియా వేదికగా రైతు మనవి.



# ఉచిత కంటి వైద్య శిబిరం 100మందికి పైగా కంటి పరీక్షలు

ఉదయం న్యూస్ శిరివెళ్ల

సిరివెళ్ల సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయానంద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపుగా 100 మంది పైగా కంటి పరీక్షలు చేశారు. వారిలో 29 మందికి పైగా కంటి శుక్లం కంటిపొర గుర్తించి వారికి ఆపరేషన్ చేయించుకోమని చెప్పడం జరిగింది. ఆధార్ కార్డు ఆరోగ్య ఈ హెచ్ ఎస్ కార్డు ఉన్నవారికి ఉదయానంద్ హాస్పిటల్ లో ఆపరేషన్స్ చేస్తామన్నారు. మిగిలినవారికి మందులు ఉచితంగా పంపిణీ చేసారు,కంటి అద్దాలు వాడమని చెప్పడం జరిగింది. శిబిరంలో ఉదయానంద హాస్పిటల్ అప్టోమెట్రిస్ట్ ప్రవీణ్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అశోక్, కంటి వైద్యాధికారి సౌమ్య రెడ్డి, కంటి పరీక్షాన్ని పనులు ప్రవీణ్ కుమార్, కంటి వైద్య సిబ్బంది ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్ నేచర్ ను తీసుకొని రావాలని అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై ఉక్కు పాదం

ఉదయం న్యూస్ దొర్నిపాడు



దొర్నిపాడు మండల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు స్వీకరించిన %G%.శ్రీకాంత్ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు..అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడుతూ, దొర్నిపాడు మండలం మా సొంత మండలం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీస్ నేచర్ ను తీసుకొని రావాలని అసాంఘిక కార్యకలాపాలు చేసే వారిపై ఉక్కు పాదం మోపాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..




# శిరివెళ్ల మోడల్ స్కూల్ లో ముస్తాబు కార్యక్రమం ప్రారంభం

ఉదయం న్యూస్ శిరివెళ్ల

విద్యార్థులు శుభ్రత, క్రమశిక్షణతో పాఠశాలకు రావాలి : డీఈఓ జనార్దన్ రెడ్డిలిస్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర లక్ష్యాలపై అధికారులు ప్రసంగం పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహనలిశిరివెళ్ళ లోని స్థానిక ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఉదయం ముస్తాబు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థులు పాఠశాలకు చక్కగా ముస్తాబై రావాలనే లక్ష్యంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఇస్రాత్ బేగం అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజనల్ విద్యాధికారి ( %ణజుూ% ) జనార్ధన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులు తప్పనిసరిగా యూనిఫాం ధరిస్తూ , శుభ్రంగా , క్రమబద్ధంగా పాఠశాలకు హాజరవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.అబ్బాయిలు ఇన్షర్ట్తో , తల చక్కగా దువ్వుకొని , బెల్ట్తో పాఠశాలకు రావాలని , అమ్మాయిలు రెండు జడలు వేసుకొని బ్లాక్ రిబ్బన్లు ధరించాలని సూచించారు. అలాగే విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.సౌచాలయాలకు వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , అందుకోసం ప్రతి పాఠశాలలో లిక్విడ్ హ్యాండ్వాష్ ఏర్పాటు చేయాలని సూచించారు.పరిశుభ్రత వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని ఆయన తెలిపారు.తదుపరి స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో చెట్లు నాటారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప విద్యాశాఖ అధికారి శంకర్ ప్రసాద్ , శిరివెళ్ళ మండల స్పెషల్ ఆఫీసర్ , పీడీ సూర్య నారాయణ కూడా హాజరై స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. పచ్చదనానికి పెద్దపీట వేయాలని , పర్యావరణాన్ని కాపాడుకోవాలని , ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగార్జున రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థిని - విద్యార్థులు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# షుగర్ ఉన్నవారు తినొచ్చా..





షుగర్ ఉన్నవారు.. డైట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో భాగంగా తియ్యని ఫుడ్స్ తినకూడదని అంటారు. మరి ఖర్జూరాలు తినొచ్చా లేదా అనేది తెలుసుకోండి.

ఖర్జూరంలో ఎన్నో హెల్దీ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిలో పోషకాలు, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, కాపర్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా సెలీనియం ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది.

మధుమేహం.. ప్రజెంట్ లైఫ్‌లో చాలా మంది ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్. ఇది ఈ రోజుల్లో పిల్లల్లోనూ కనిపిస్తుంది. వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అదే విధంగా సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య వచ్చినప్పుడు దానిని కంట్రోల్ చేసుకోవాలి. లేకపోతే ఇతర అవయవాలపై ఎఫెక్ట్ చూపిస్తుంది. స్వీట్స్ తినడంవల్ల ఈ సమస్య ఎక్కువ అవుతుందనే వాదన ఉంది..

రోజుకి ఎన్ని తినొచ్చు.. నిజానికి ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ షుగర్ ఉన్నవారు తినొచ్చు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ 43 నుంచి 55 శాతం వరకూ ఉంటుంది. కాబట్టి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు త్వరగా పెరగవు. అందుకే, వీటిని తినొచ్చు. ఇందులోని ఫైబర్ కంటెంట్ షుగర్ వారికి హెల్ప్ చేస్తుంది. దాదాపు 100 గ్రాముల ఖర్జూరంలో 8 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

గ్లైసెమిక్ ఇండెక్స్.. డేట్స్ తియ్యగా ఉన్నప్పటికీ, వాటిలో గ్లైసెమిక్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ సమస్యకి ఎలాంటి సమస్యని కలిగించదు. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటే, రక్తంలో చక్కెరలో ఆకస్మిక స్పైక్స్‌ల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వేరే స్వీట్స్‌తో పోలిస్తే డేట్స్ గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది.

తినే ముందు.. ఖర్జూరాలతో అతిగా తీసుకోవద్దు. తక్కువగా తినండి. అయితే, వీటిని తినే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. వారిచ్చే సలహాల ప్రకారమే ఈ డేట్స్‌ని తినడం మంచిది.















# లివర్‌ను ఆరోగ్యంగా ఉంచే.. సూపర్ ఫుడ్స్..!

ప్రపంచ జనాభాలో సుమారు 38% మంది ఫ్యాటీ లివర్ కారణంగా ఇబ్బందిపడుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. చాలామంది లివర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలో 500పైగా పనులు నిర్వహిస్తుంది. కాలేయం మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. ఇలాంటి ముఖ్యమైన అవయవాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. కొన్ని సూపర్ ఫుడ్స్ సహాయపడతాయి.

పసుపు..

పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. కర్కుమిన్‌లో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. పసుపు శరీరంలోని మంటను తగ్గిస్తుందని, లివర్‌కు హానిచేసే ముప్పులను నివారిస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. మీ డైట్‌లో పసుపు కచ్చితంగా చేర్చుకోండి. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి, శరీరంలో ఆక్సిడెటవ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీలో కాటెచిన్ కంటెంట్.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోని వాపును తగ్గించడం ద్వారా.. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రోజూ గ్రీన్ టీ తాగితే.. లివర్ సమస్యల ముప్పు తగ్గుతుంది.

సిట్రస్ పండ్లు.. ద్రాక్ష, నిమ్మ, కమల, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించి.. అనారోగ్యాల ముప్పు తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు.

క్రూసిఫరస్ కూరగాయలు.. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ వంటి క్రూసిఫరస్ కూరగాయలలో.. గ్లూకోసినోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ కూరగాయలలోని సమ్మేళనాలు మీ శరీరంలోని టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. క్రూసిఫరస్ కూరగాయలు మీ డైట్‌లో చేర్చుకుంటే.. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది.

ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్.. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. లివర్ పనితీరును మెరుగుపరచడానికీ సహాయపడతాయి. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. మీ డైట్‌లో సాల్మన్, మాకరల్, ట్యూన్, అవిసె గింజలు, చియా సీడ్స్, అవకాడో వంటి ఆహార పదార్థాల్లో ఒమేగా- 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తుంది.

బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తాయి. అంతకు మించి, బీట్‌రూట్‌లో బీటైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి.


వాల్‌నట్స్.. వాల్‌నట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వాల్‌నట్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇవి లివర్ డిటాక్స్ పనితీరుకు సహాయపడతాయి. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తీసుకోండి.

# నీటితో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గి జుట్టు పెరుగుతుందట..

చుండ్రు.. ఈ సమస్యతో చాలా మంది బాధపడతారు. ఈ సమస్య వచ్చిదంటే చాలు జుట్టు బలహీనమవ్వడమే కాకుండా రాలుతుంటుంది. స్కాల్ప్ ఇన్ఫెక్షన్‌కి కారణమవుతుంది. మరి చుండ్రుని దూరం చేయాలంటే ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.

చుండ్రు చాలా చిరాకుగా ఉంటుంది. తలలో ఎక్కువగా దురద ఉంటుంది. దీని వల్ల జుట్టు పాడవుతుంది. అంతేనా, జుట్ట రాలడం దగ్గర్నుంచి ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. ఇలాంటి సమస్యల నుంచి బయటపడాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి.





అందులో భాగంగా ఇంట్లోనే దొరికే కొన్ని పదార్థాలతో చుండ్రుని దూరం చేయొచ్చు. అదెలానో చూద్దాం.


కరివేపాకు నీరు.. కరివేపాకు జుట్టు పెరుగుదలకి, జుట్టు నెరసిపోకుండా హెల్ప్ చేస్తుంది. నూనెలో కరివేపాకు వేసి వేడి చేసి ఆ నూనెని జుట్టుకి అప్లై చేయండి. దీని వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకు నీరు వాడడం వల్ల చుండ్రుని కూడా దూరం చేస్తుంది. కరివేపాకు రసంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుని దూరం చేస్తాయి.


పసుపు నీరు.. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. పసుపు నీటితో తలని కడిగితే మీ జుట్టుకి లాభాలు ఉన్నాయి. ఇది చుండ్రుని పోగొట్టడంలో హెల్ప్ చేస్తుంది. పచ్చి పసుపుని గ్రైండ్ చేసి నీటిలో వేసి మరిగించి ఆ నీటితో తలని కడగండి.



నిమ్మరసం.. నిమ్మకాయ సహజంగానే చుండ్రుని దూరం చేస్తుంది. నిమ్మరసం చుండ్రుకి ఉపయోగపడుతుంది. ఎందుకంటే, ఇది చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని పాడు చేస్తుంది. తలలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది.

వేప నీరు.. ఇన్ఫెక్షన్, అలర్జీలను దూరం చేయడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. వేప నీరు చుండ్రుని పోగొడుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది జుట్టు మూలాల్లో పేరుకుపోయిన దుమ్ముని దూరం చేసి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తలస్నానం చేసేటప్పుడు ఏదైనా షాంపూ వాడితే మంచిది.





మెంతి నీరు... జుట్టుని మెంతి నీటితో కడిగితే చుండ్రు తగ్గుతుంది. అంతేకాకుండా, జుట్టు బలంగా, పొడుగ్గా పెరుగుతుంది. మెంతులని రాత్రంతా నీటిలో నానబెట్టి పేస్టులా చేయాలి. తర్వాత పేస్టుని జుట్టుకి రాస్తే బలంగా మారడంతో పాటు చుండ్రు దూరమవుతుంది.

# 41 మంది మావోయిస్టుల లొంగుబాటు

## డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్

## లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి

## కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు



హైదరాబాద్: నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం.. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలిన్లైంది.

# బెట్టింగ్ యాప్స్ కేసులో ఇడి దూకుడు

## సోనూసూద్ సహా మాజీ క్రికెటర్లు యువరాజ్, ఊతప్పల ఆస్తుల అటాచ్

**న్యూఢిల్లీ:** బెట్టింగ్ యాప్స్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, బాలీవుడ్ నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తుల్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. ఆ జాబితాలో నటి ఊర్వశీ రౌతేలా తల్లితో పాటు టీఎంసీ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ వీరిని ఇప్పటికే విచారించగా.. తాజాగా అటాచ్ చేసిన ఆస్తుల విలువ రూ.7.93 కోట్లని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గతంలో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఇద్దరు మాజీ క్రికెటర్లు అన్ని విషయాలు తెలిసే వివిధ సంస్థల ప్రమోషన్ కోసం విదేశీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని గుర్తించింది. ఈ నేపథ్యంలోనే శిఖర్ ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల స్థిరాస్తిని, సురేశ్‌కు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్‌లను సీజ్ చేసేందుకు మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్ వేదికగా రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ కోసం సెలబ్రెటీలు కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇటీవల బెట్టింగ్ యాప్స్ కోసం ప్రమోషన్ చేసిన వారిపై ఈడీ కొరడాఝులిపిస్తుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, మనీ లాండరింగ్ నిరోధక చట్టం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అధికారులు దూకుడు పెంచారు. పీఎంఎల్ ఏ కేసులో ప్రముఖల ఆస్తులను అటాచ్ చేశారు. ఇప్పటికే నటులు సోనూసూద్, నేహాశర్మ ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ, తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప, టీఎంసీ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి, నటి ఊర్వశి రౌతేలా తల్లి ఆస్తులు సైతం అటాచ్ చేశారు.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

భద్రాద్రి కొత్తగూడెం: పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.



పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి

చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి

ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి

కేంద్రాన్ని కోరిక కవిత





# ఫోన్ ట్యాపింగ్ కేసు

## ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు



న్యూఢిల్లీ: తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ అంబరి కిషోర్ జా కూడా సిట్‌లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

## కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం దారుణం

విజయవాడ:కార్మిక చట్టాల రద్దు గురించి పార్లమెంటులో చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టినా కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని లెఫ్ట్ నేతలు మండిపడ్డారు. ఈ కోడ్‌ల ప్రకారం దేశంలోని 70 శాతం పరిశ్రమల్లోని 74 శాతం కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకుండా పోతున్నాయి. ప్రజా సంక్షేమ చట్టాలను రద్దు చేస్తూ కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను నివారించగలిగే స్థితి రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలకు వుంది. ఈ పార్టీలు మద్దతు ఇవ్వకపోతే కేంద్ర ప్రభుత్వం మనుగడ కోల్పోతుంది. మన రాష్ట్రంలోని గ్రామీణ కూలీలకు, మౌలిక సౌకర్యాల ఏర్పాటుకు తోడ్పడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కుదించి రాష్ట్రంపై భారం వేస్తున్న బిల్లును బలపరచి ఆర్థిక భారం రాష్ట్రంపై వేయవద్దని టిడిపి ఎంపీ కోరడం విడ్డూరంగా వుంది. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావలసిన నిధులే ఇవ్వని కేంద్రం ఈ విజ్ఞప్తులకు, విన్నపాలకు స్పందిస్తుందా అని అన్నారు.

స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన బిజెపి ఏలుబడిలో బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చింది. కార్మికుల జన్మహక్కుగా వున్న సమ్మె హక్కు ప్రమాదంలో పడింది. గతంలో జర్మనీ, ఇటలీ దేశాల్లో ఫాసిస్టు పాలకులు చేసిన మొదటి పని కార్మిక సంఘాలను నిషేధించడం, వారి చట్టబద్ధ హక్కులను కాలరాయడం. నేడు దేశంలో అదే తరహా విధానాలు అమలవుతున్నాయని సిపిఎం నేతలు మధు, గఫూర్‌లో వేర్వేరుగా అభిప్రాయపడ్డారు. 2005లో ప్రారంభించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ వ్యవసాయ కూలీలకు పనిని హక్కుగా ఇచ్చింది. ఆ హక్కును తొలగించి, రాష్ట్రాలపై నిధుల భారం వేస్తూ వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (విబి-జి ఆర్ఎఎమ్ జి) బిల్లును ఆమోదించుకున్నారు. వారి మతతత్వ ఎజెండాకు అనుగుణంగానే పాత చట్టంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి 'రామ్' వచ్చేలా పేరు పెట్టారని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా ఉపాధి చట్టానికి కేంద్రం నిధులు తగ్గిస్తూ వచ్చింది. ఈ చట్టంలో అవినీతి జరుగుతుందని, వ్యవసాయ సమస్యలకు కారణమని, ఉచిత పథకాలు ఎంత కాలమని బిజెపి నేతలు, వారి అనుంగ మీడియా చాలా కాలంగా చేస్తున్న ప్రచారానికి తగ్గట్టుగానే కొత్త బిల్లును తెచ్చారని మండిపడ్డారు. 12.16 కోట్ల మంది గ్రామీణ పేదలకు ఇచ్చే ఈ అతికొద్ది మొత్తమే అవినీతి, అక్రమం అయితే మోడీ 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ కంపెనీలకు రూ.17.2 లక్షల కోట్ల రుణాలను రద్దు చేయడాన్ని ఏమనాలని నిలదీశారు.

## ఉపాధి హామీ పథకం సవరణలకు నిరసన


అమరావతి:ఉపాధి హామీ పథకం సవరణలకు వ్యతిరేకంగా. వామపక్షాలు, కార్మిక, వ్యవసాయ, రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రంలో పలుచోట్ల నిరసనలు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం సవరణలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం సాగిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి సిపిఎం నాయకులు వి.శ్రీనివాసరావు, కె.లోకనాథం, సిహెచ్ నర్సింగరావు, ఎం.జగ్గు నాయుడు, తదితరులు కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ?. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలను రద్దు చేయాలన్నారు. చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. యుపిఎ ప్రభుత్వంపై వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌలిక స్వభావాన్ని కేంద్ర ప్రభుత్వం మారుస్తోందన్నారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధి హామీ పథకానికి 'రాంరాం' పలకనుందన్నారు.

## ప్రజా సమస్యలపై పట్టింపు లేని సమావేశాలు !

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కూడా మమ అనిపించారు. ఏ సమస్యపైనా సమగ్ర చర్చ జరగ కుండానే సాగాయి. ఈ సమావేశాల్లో కూడా అధికార ఎన్‌డిఎ కూటమిదే పైచేయిగా సాగింది. ఒకప్పుడు విపక్షాలది పైచేయిగా ఉండేది. విపక్షంలో అనుభవ రాహిత్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. డిసెంబరు 1న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు తొలినాటి నుండి గందరగోళంగానే సాగాయి. అందుకే ప్రభుత్వంపై పైచేయి సాధించడంలో, ప్రజల పక్షాన కొట్లాడంలో విఫలం అయ్యారు. పార్లమెంటులో గొడవ పడడం, వాకౌట్ చేయడం, బయట ధర్నాలు చేయడం పరిపాటిగా మారింది. సమస్యలపై కేంద్రాన్ని నిలదీసే సత్తా ఉన్న నేతలు కానరావడం లేదు. అందుకే ప్రభుత్వం తాను కోరుకున్నట్లుగా వందేమాతరంపై చర్చించింది. ఎన్నికల సంస్కరణలపై తూతూమంత్రంగా చర్చ సాగింది. ఉపాధిహామీని రద్దు చేసి జీ రాం జీ బిల్లును ఆమోదించింది. ఢిల్లీ కాలుష్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై సమగ్రంగా చర్చించి, పరిస్కారం కనుగొనే ప్రయత్నం చేయడంలో అధికార, విపక్షం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంతటి తీవ్ర సమస్యపై పార్లమెంటు సభ్యుల్లో అవగాహన కొరవడడం ప్రజల దురదృష్టం. ఇలాంటి వారు ఏ సమస్య పైనా సీరియస్‌గా చర్చిస్తారని అనుకోవడం బుద్ధి తక్కువే అవుతుంది. ఇక అన్నింటికి మించి పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భం లోనూ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలో ఉంటున్నారు. చర్చలో పాల్గొనడం, సమాధానం చెప్పడం అన్నది అరుదుగా కనిపిస్తోంది. అలాగే ప్రధాని తరవాత విపక్షనేత కూడా రాహుల్ జర్మనీ చెక్కేశారు. అసలు సమావేశాల సందర్భంగా ఇలాంటి పర్యటనలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. ఇక కార్మిక చట్టాలపై సర్వత్రా వ్యతిరేకత వస్తోంది. ప్రధానంగా లెఫ్ట్ పార్టీలు వీటిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దేశం ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలు పార్లమెంట్ సమావేశాల్లో కనీస ప్రస్తావనకు కూడా రాలేదు. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలవుతున్న రెండవ విడత ఓటర్ల జాబితా సవరణ పై ఎన్నికల సంస్కరణ పేరుతో చర్చించినా విపక్షాలు సఫలం కాలేదు. అనేక అంశాలను చర్చించాల్సి ఉన్నా కేవలం సర్‌పై మాత్రమే దృష్టి సారించింది. బీహార్ ఎన్నికల ఫలితాలను ఈ 'సర్' తలకిందులు చేసిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కనీస వివరణ ఇవ్వడానికి కూడా కేంద్రం సిద్ధం కాలేదు. రెండవ విడత సవరణ జరుగుతున్న రాష్ట్రాల్లో సుమారు 11 కోట్ల మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రతిపక్షాలు ఆందోళన చేయడమే తప్ప సూటిగా జరిగే తప్పులను లేవనెత్తలేక పోయారు. ఎవరి ఓటు గల్లంతు అవుతుందో చెప్పడం లేదు. ప్రజాస్వామ్య సౌధానికి పునాది అయిన ఓటునే 'సర్' బీటలుబారుస్తుందనడం ద్వారా ఆరోపణలు చేయడం తప్ప ఆధారాలతో నిలదీయడంలో విపక్షం పూర్తిగా విఫం అయ్యింది. ఇకపోతే ఇప్పటి వరకు అమలులో వున్న కార్మిక, కర్షక చట్టాలు సమగ్రమైనవి, సర్వసమస్యలను పరిష్కరించేవి కాకపోయినా మార్పులు చేశారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేశారు. కోట్ల మంది గ్రామీణ కూలీలకు 'పని' గ్యారంటీగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పథకం పేరు మారింది. పనితీరు మారింది. నిధులు విడుదలా మారింది. దేశ సైనిక, ఆర్థిక రక్షణకు తోడ్పడిన అణు, బీమా రంగాల్లోకి నూరు శాతం విదేశీ పెట్టుబడుల ప్రవేశానికి అనుమతులు ఇచ్చే బిల్లులను ఆమోదించారు. సెల్‌ఫోన్‌ల ద్వారా వ్యక్తుల రహస్యాలను సేకరించేందుకు ఉద్దేశించిన 'సంచార్ సాథి' బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించి, ప్రతిఘటనతో వెనక్కు తగ్గారు. 71 పాత చట్టాలను రద్దు లేదా సవరణ చేసే మరో బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. పార్లమెంట్ సమావేశాలకు కొద్ది రోజుల ముందు ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లు, రక్షణ వైఫల్యాలు, ఉగ్రవాద నిర్మూలనకు కేంద్రం చేపడుతున్న చర్యల గురించి పార్లమెంట్‌కు చెప్పాల్సిన బాధ్యతను విపక్షంతో పాటు కేంద్రం కూడా విస్మరించింది. అలాగే 'వికసిత భారత్' రాజధాని ఢిల్లీలోని ఒకరోజు నివసిస్తే కాలుష్యం వల్ల 15 సిగరెట్లు కాల్చినంతగా ఆరోగ్యం చెడిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతటి కాలుష్యానికి కారణాలు ఏమిటన్నదాని నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటో, ప్రజలు ఏమీ చేయాలో పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వం చెబుతుందని ఆశించినవారికి నిరాశే మిగిలింది. డాలర్‌లో రూపాయి మారకం విలువ సుమారు 91 రూపాయలకు పడిపోయింది.

దీనివల్ల ముడిచమురు ధరలు పెరిగి నిత్యావసర సరుకుల ధరలతో పాటు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి, అదనపు నిరుద్యోగం పెరుగుతుంది. ఇంతటి ముఖ్యమైన అంశం పార్లమెంట్‌లో ప్రస్తావనకుకూడా రాలేదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ధిక్కరించి 5 వేల విమాన సర్వీసులను రద్దు చేసి దేశ ప్రతిష్టను దిగజార్చిన ప్రైవేట్ విమాన సర్వీసు 'ఇండిగో' గురించి, హెచ్1 బి వీసా, సుంకాల పెంపు, రష్యా చమురు దిగుమతులపై ఆంక్షలు విధిస్తున్న ట్రంప్ నిర్ణయాలపై చర్చ జరపకుండా ప్రజా సమస్యలను గాలికొదిలేశారు. ఇవన్నీ చర్చించేలా ఎజెండాను సెట్ చేయాల్సిన విపక్షనేతలు మరచి పోయారు.

# రవితేజ మూవీకి చిరు వాయిస్ ఓవర్








మాస్ మహారాజా రవితేజ హీరోగా ఇటీవల చాలా చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో ఏ చిత్రం కూడా పెద్దగా ప్రేక్షకులని అలరించలేకపోయింది. ఇప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు కిశోర్ తిరుమల దర్శకత్వంలో చేస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇప్పటికే ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తుండగా, ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు బలమైన ఎమోషన్ కూడా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాలో రవితేజ పాత్రను ప్రత్యేకంగా పరిచయం చేస్తూ మెగాస్టార్ చిరంజీవి తన స్వరంతో వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. సినిమాలో కీలకమైన సందర్భాల్లో రవితేజ పాత్ర గురించి వచ్చే వాయిస్ ఓవర్‌ను చిరంజీవి చెప్పనున్నారని, ఇది కథకు మరింత వెయిట్ పెంచడమే కాకుండా

సినిమాపై బలమైన ముద్ర వేయబోతుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. చిరంజీవి వాయిస్ ఓవర్ ఉండటం వల్లే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరుకున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్, శాటిలైట్ హక్కుల డీల్స్ కూడా భారీ ధరకు పూర్తయ్యాయి. ప్రముఖ జీ గ్రూప్ ఈ సినిమా హక్కులను భారీ మొత్తానికి సొంతం చేసుకున్నట్లు సమాచారం. థియేట్రికల్ రిలీజ్ తర్వాత జీ5 ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు రానుండగా, శాటిలైట్ ప్రసారాన్ని జీ తెలుగు మరియు జీ సినిమా ఛానల్స్ నిర్వహించనున్నాయి. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే భీమ్స్ మ్యూజిక్‌పై ఉన్న క్రేజ్‌కు తోడు రవితేజ ఎనర్జీ, కిశోర్ తిరుమల కథనం కలిసి ఈ సినిమాను హిట్ ట్రాక్‌లో నిలబెడతాయనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు మాస్ ప్రేక్షకులను కూడా ఆకట్టుకునే అంశాలతో 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సిద్ధమవుతోందని, రిలీజ్ దగ్గరపడే కొద్దీ ఈ సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# అల్లు అర్జున్ సిస్టర్‌గా మృణాల్ ఠాకూర్?





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కబోయే భారీ చిత్రంపై బన్నీ ఫ్యాన్స్‌తో పాటు సినీ ఇండస్ట్రీలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే అధికారిక అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో క్రేజీ టాక్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు సిస్టర్ రోల్‌లో నటించబోతున్నారట. ఈ పాత్ర కథలో చాలా కీలకమైనదిగా, బలమైన ఎమోషనల్ టోన్‌తో సాగుతుందని టాక్. అన్న–చె÷–లలెల మధ్య బంధం, భావోద్వేగాలను అట్లీ తన మార్క్ స్టైల్‌లో చూపించబోతున్నాడని, ఈ పాత్ర ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేస్తుందని అంటున్నారు. అయితే ఇది అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. నిజంగా మృణాల్ సిస్టర్ రోల్‌లో కనిపిస్తారా? లేక మరో షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో వస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.ఇక ఈ సినిమాకు సంబంధించిన మరో హైలైట్ ఏమిటంటే.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకోణె ఇందులో మెయిన్ హీరోయిన్‌గా నటించనుండగా, జాన్వీ కపూర్ మరో కీలక హీరోయిన్ పాత్రలో కనిపించనుంది. ఒకే సినిమాలో ఇంతమంది స్టార్ హీరోయిన్లు ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై మరింత క్రేజ్ పెరుగుతోంది.కథ విషయానికి వస్తే.. మాఫియా బ్యాక్‌డ్రాప్‌లో ఓ డాన్ చుట్టూ తిరిగే పవర్‌ఫుల్ కథను అట్లీ సిద్ధం చేశాడట. యాక్షన్, ఎమోషన్, డ్రామా అన్నీ సమపాళ్లలో ఉండేలా స్క్రిప్ట్‌ను రూపొందించినట్టు సమాచారం. అల్లు అర్జున్‌ను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఒక కొత్త షేడ్స్ ఉన్న పాత్రలో చూపించేందుకు అట్లీ ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ వ్యాల్యూస్ విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా, హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కించేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారట. అంతేకాదు, ఈ సినిమాలో కొన్ని ప్రత్యేక గెస్ట్ రోల్స్ కూడా ఉండబోతున్నాయని టాక్. వాటి కోసం అట్లీ పలువురు స్టార్ నటులను సంప్రదించనున్నారని సమాచారం. ఆ గెస్ట్ రోల్స్‌లో ఎవరు కనిపిస్తారన్నది మరో ఆసక్తికర అంశంగా మారింది.

# రెండు ఓటిటిల్లోకి సంతాన ప్రాప్తిరస్తు




ప్రేమ, కెరీర్, రిలేషన్‌షిప్స్ మాత్రమే కాదు, ఈతరం చెప్పలేనంత సున్నితమైన సమస్యలతో కూడా సంఘర్షణ పడుతోంది. అందులో ఒకటి సంతాన లేమి. బయటికి మాట్లాడాలంటే సంకోచం, లోపల వేల సందేహాలు, వందల ఒత్తిడులు. అలాంటి సున్నితమైన విషయాన్ని కథగా మలచుకున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటించిన ఈ సినిమాకు సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహించాడు. నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఇప్పుడి ఇదే చిత్రం తాజాగా రెండు ఓటీటీల్లో విడుదల కానుంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో', 'జియో హాట్‌స్టార్'లో ఈ నెల 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చైతన్య (విక్రాంత్) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ ఎగ్జామ్ సెంటర్ లో కల్యాణి (చాందిని చౌదరి) ను చూసి ప్రేమలో పడతాడు. ఇద్దరూ దగ్గరౌతారు. కల్యాణి తండ్రి ఈశ్వరరావు (మురళీధర్ గౌడ్) వీరి ప్రేమని వ్యతిరేకించడంతో ఇద్దరూ పారిపోయి పెళ్లి చేసుకుంటారు. త్వరగా బిడ్డని కనేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తాడు చైతు. కాకపోతే పిల్లల విషయంలో తన ప్రయత్నాలు ఫలించవు. దీంతో ఓ సంతాన సాఫల్య కేంద్రాన్ని ఆశ్రయిస్తాడు. వైద్య పరీక్షలు చేయించుకోగా చైతన్యకి ఓ సమస్య ఉన్నట్లు బయట పడుతుంది. తర్వాత ఏం జరిగింది? తన సమస్య కారణంగా చైతన్య ఎలాంటి పరిస్థితులు ఎదురుకున్నాడు? చివరకు చైతన్య, కల్యాణికి పిల్లలు పుట్టారా లేదా ?అనేది మిగతా కథ.

# ధురంధర్‌తో సత్తా చాటిన అక్షయ్ ఖన్నా




'ధురంధర్' వంటి సూపర్ హిట్ సినిమాతో సీనియర్ నటుడు అక్షయ్ ఖన్నా క్రేజ్ మరోసారి ఆకాశాన్ని తాకింది. రణవీర్ సింగ్ హీరోగా నటించిన ఈ సినిమాలో అక్షయ్ ఖన్నా రెహ్మాన్ డకైట్ అనే పవర్‌ఫుల్ నెగటివ్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విలన్ అయినప్పటికీ హీరోకంటే ఎక్కువ ప్రశంసలు దక్కడం ఆయన నటనకు నిదర్శనంగా మారింది. ప్రతి సీన్‌లో తనదైన స్టైల్, ఇంపాక్ట్‌తో మెరిసిన అక్షయ్ ఖన్నా 'ధురంధర్' సినిమాకు ప్రధాన బలంగా నిలిచారు. ఇదే ఏడాది ప్రారంభంలో విక్కీ కౌశల్ హీరోగా నటించిన 'చావా' సినిమాలో ఔరంగజేబు పాత్రలో అద్భుతమైన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఆయన, ఇప్పుడు 'ధురంధర్'తో మరోసారి తన సత్తా చాటారు. కథ, పాత్ర ఏదైనా సరే.. తెరపై కనిపిస్తే తనదైన ముద్ర వేయడం అక్షయ్ ఖన్నాకే చెల్లింది అని అభిమానులు అభిప్రాయపడుతున్నారు.

ఇక సినిమాలతో పాటు అక్షయ్ ఖన్నా వ్యక్తిగత జీవితం కూడా తరచూ చర్చకు వస్తుంటుంది. ప్రస్తుతం ఆయన వయసు సుమారు 50 సంవత్సరాలు. అయినప్పటికీ ఇప్పటివరకు పెళ్లి చేసుకోలేదు. దీనిపై గతంలో ఓ మీడియా ఇంటర్వ్యూలో అక్షయ్ ఖన్నా చాలా స్పష్టంగా మాట్లాడారు. 'నాకు బాధ్యతలు వద్దు. నేను ఒంటరిగా ఉండటానికే ఇష్టపడతాను. ఎవరి గురించి ఆందోళన చెందకుండా నా జీవితాన్ని నేను ఆస్వాదించాలనుకుంటాను. నాకు ఇప్పుడు ఉన్న జీవితం చాలా బాగుంది. దాన్ని ఎందుకు మార్చుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. అక్షయ్ ఖన్నా ప్రముఖ బాలీవుడ్ నటుడు వినోద్ ఖన్నా కుమారుడు. 2025 నాటికి ఆయన మొత్తం ఆస్తులు సుమారు రూ.167 కోట్లుగా అంచనా వేయబడుతున్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో బంగ్లాలు, విలాసవంతమైన కార్లు ఆయన సొంతం. సినిమాలతో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడుల ద్వారా కూడా భారీగా సంపాదిస్తున్నారు. నటుడిగా, వ్యక్తిగా తనదైన మార్గంలో ముందుకు సాగుతున్న అక్షయ్ ఖన్నా, పెళ్లి లేకుండానే సంతృప్తికరమైన జీవితాన్ని గడుపుతూ బాలీవుడ్‌లో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటున్నారు. 'ధురంధర్' విజయంతో ఆయనకు మరిన్ని ఆసక్తికర పాత్రలు రావడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# హద్దుమీరిన అభిమానం

## నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం





కొన్నిసార్లు అభిమానం హద్దులు దాటితే అది అభిమానంగా కాకుండా వేధింపుగా మారుతుంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొంతమంది అభిమానుల ప్రవర్తనపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హీరోయిన్ నిధి అగర్వాల్‌కు ఇలాంటి షాకింగ్ అనుభవమే ఎదురైంది. ఆమెను చుట్టుముట్టిన అభిమానులు తోసేసుకుంటూ హీరోయిన్‌పైకి ఎగబడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రభాస్ హీరోగా నటిస్తున్న హారర్ కామెడీ థ్రిల్లర్ 'రాజాసాబ్'లో ముగ్గురు హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. ఈ చిత్రంలోని 'సహన సహన' పాటను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని లూలూ మాల్‌లో సాంగ్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు నిధి అగర్వాల్‌తో పాటు మరో హీరోయిన్ రిధి కుమార్ కూడా హాజరయ్యారు. సాంగ్ లాంచ్ కార్యక్రమానికి భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈవెంట్ జరుగుతున్నంతసేపూ స్టేజ్ ముందు గుమిగూడిన అభిమానులు తోసుకుంటూనే కనిపించారు. అయితే ఈవెంట్ ముగిసిన తర్వాత పరిస్థితి మరింత దారుణంగా మారింది. నిధి అగర్వాల్ బయటకు వెళ్లే సమయంలో ఒక్కసారిగా అభిమానులు ఆమెపైకి ఎగబడారు. తోసుకుంటూ ముందుకు రావడం, చేతులు వేయడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. సెక్యూరిటీ సిబ్బంది తీవ్రంగా శ్రమించడంతో చివరికి నిధి అగర్వాల్ కారులోకి ఎక్కగలిగింది. కారులో కూర్చోగానే ఆమె 'ఓ మై గాడ్' అంటూ షాక్‌కు గురైన దృశ్యాలు వీడియోల్లో కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా 2026 సంక్రాంతికి విడుదల కానుంది. జనవరి 9న థియేటర్లలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.